జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528


కృష్ణ | గురువారం 16 ఏప్రిల్ 2026 | సంపుటి : 01 | సంచిక : 283 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## 24ఏళ్లలో మోదీపై ఒక్క అవినీతి మచ్చ లేదు

- టీఎంసీ దోచుకున్న ప్రతి పైసా తిరిగి వసూలు చేస్తాం: అమిత్ షా
- బెంగాల్‌లో ఎన్నికల ర్యాలీలో అమిత్ షా
- టీఎంసీ సర్కార్‌పై విమర్శలు
- అధికారంలోకి వచ్చాక గుర్ఖా నేతలపై కేసుల ఉపసంహరించుకోవాలని హామీ



## మాతృమూర్తి పేరిట మొక్క నాటాలి

- ఈ 9 పనులు చేస్తామంటూ ప్రతిజ్ఞ తీసుకోవాలి'
- ప్రజలకు ప్రధాని మోదీ విజ్ఞప్తి
- నీటి సంరక్షణ, ప్రకృతి వ్యవసాయం నుంచి ఫిట్‌నెస్, సేవ వరకు 9 ప్రతిజ్ఞలు తీసుకోవాలని పిలుపు





## డీలిమిటేషన్‌పై దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందాల్సిన పనిలేదు

- లోక్‌సభలో అన్ని రాష్ట్రాల వాటాను ఏకరీతిగా 50శాతం పెంచనున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడి
- అన్ని పార్టీలతో మాట్లాడిన తర్వాతే ఒక నిర్ణయం: నిర్మలా సీతారామన్



## తెదేపా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా
# నారా లోకేశ్

- 29 మందితో పొలిట్ బ్యూరో, 31 మందితో జాతీయ కమిటీ, 185 మందితో రాష్ట్ర కమిటీ కూర్పు
- జాతీయ ప్రధాన కార్యదర్శులు-3, జాతీయ ఉపాధ్యక్షులు-18, జాతీయ అధికార ప్రతినిధులు-10
- తెదేపా ఏపీ అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాస్ కొనసాగనున్నారు

**అమరావతి**

తెదేపా కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షుడిగా మంత్రి నారా లోకేశ్‌ను ప్రకటించింది. తెదేపా ఏపీ అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాస్ కొనసాగనున్నారు. పొలిటిబ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీలను ఈ మేరకు పార్టీ ప్రకటించింది. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శులుగా రామ్మోహన్ నాయుడు, బైరెడ్డి శబరి, రాజేశ్ కిలార్‌లను పార్టీ నియమించింది. సీనియర్లకు గౌరవమిస్తూ.. - మిగతా3లో

# మారనున్న ముఖచిత్రం

- కొత్తగా 13 లోక్‌సభ నియోజకవర్గాలు
- చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరిగే అవకాశం
- పునర్విభజనతో ఉమ్మడి విశాఖ, తూర్పుగోదావరి, గుంటూరు తదితర చోట్ల పెరిగే అవకాశం
- ప్రస్తుతం ముగ్గురే మహిళా ఎంపీలు
- 33% రిజర్వేషన్‌తో భవిష్యత్తులో 12-13 మందికి అవకాశం



**అమరావతి**

నియోజకవర్గాల పునర్విభజన బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. ఈ బిల్లుల ద్వారా లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల సీట్ల పునర్విభజన జరగనుంది. లోక్‌సభలో ప్రస్తుతం 543 స్థానాలు ఉండగా ఆ సంఖ్యను గరిష్టంగా 850కి పెంచే అవకాశం ఉంది. ఇందులో రాష్ట్రాలకు 815 స్థానాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు మరో 35 సీట్లు కేటాయించనున్నారు. రాష్ట్రంలోనూ లోక్‌సభ నియోజక వర్గాల ముఖచిత్రం మారనుంది. పునర్విభజన బిల్లు నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో 25 లోక్‌సభ స్థానాలు ఉండగా మరో 13 వరకు పెరిగే అవకాశం ఉంది. మహిళలకు 33% రిజర్వేషన్ల నేపథ్యంలో చట్టసభల్లో వారి ప్రాతినిధ్యం కూడా - మిగతా3లో



## అమర్‌నాథ్ యాత్ర రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం

- అమర్‌నాథ్ యాత్రకు ప్రతి ఏడాది లాగే ఈసారి కూడా లక్షలాది భక్తులు
- ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపడుతున్న అధికారులు



## నియోజకవర్గాల పునర్విభజన బిల్లును వ్యతిరేకించాలని నిర్ణయం తీసుకున్నాం

- మహిళా రిజర్వేషన్ బిల్లుకు మేం మద్దతు ఇస్తున్నాం
- బిల్లు ప్రవేశపెడుతున్న విధానంపైనే మాకు అభ్యంతరం
- రాజకీయ దురుద్దేశంతో ఈ బిల్లు తెస్తున్నారు
- బిల్లుకు వ్యతిరేకంగా విపక్షాలన్నీ పోరాడుతాయి: ఖర్గే

# బాలికలదే పైచేయి

- ఇంటర్ ఫలితాలు విడుదల చేసిన మంత్రి లోకేశ్
- ప్రథమ సంవత్సరం 77 శాతం మంది, ద్వితీయ సంవత్సరంలో 81 శాతం ఉత్తీర్ణత
- విజయం సాధించలేకపోయిన విద్యార్థులు నిరుత్సాహపడవద్దని మంత్రి లోకేశ్ సూచన
- రెండో సంవత్సరం బాలురు 76 శాతం, బాలికలు 85 శాతం
- మొదటి ఏడాది 4,71,864 మంది పరీక్షలకు హాజరుకాగా 3,61,526 మంది ఉత్తీర్ణత



**అమరావతి**

రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలను విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విడుదల చేశారు. ప్రథమ సంవత్సరం 77 శాతం మంది, ద్వితీయ సంవత్సరంలో 81 శాతం ఉత్తీర్ణత సాధించారు. రెండింటిలోనూ బాలికలే పై చేయి సాధించారు. మొదటి సంవత్సరానికి సంబంధించి గత 12 ఏళ్లలో అత్యధిక ఉత్తీర్ణత శాతం నమోదు కాగా ద్వితీయ సంవత్సరంలో రెండో అత్యధిక ఉత్తీర్ణత శాతం కావటం విశేషం. ఈ సారి విజయం సాధించలేకపోయిన విద్యార్థులు నిరుత్సాహపడకుండా ఒక పాఠంగా తీసుకుని మరింత కృషి చేసి తిరిగి విజయాన్ని సాధించాలని మంత్రి లోకేశ్ సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం విద్యార్థులకు మానసికంగా తోడ్పాటునందించాలని - మిగతా3లో

## ఏపీలో నేటి నుంచే
# జనగణన

- తొలుత హౌస్ లిస్టింగ్
- సెన్సస్ అధికారి జె.నివాస్
- రాష్ట్రంలో నేటి నుంచి సెన్సస్ ప్రక్రియ ప్రారంభం
- కేంద్ర, రాష్ట్ర ప్రణాళికలకు సెన్సస్ ప్రామాణికమని తెలిపిన సెన్సస్ అధికారి జె.నివాస్
- దీనికి ప్రజలు పూర్తిగా సహకరించాలని పిలుపు



**అమరావతి**

నేటి నుంచి ఏపీలో సెన్సస్ 2027 ప్రక్రియ ప్రారంభించనున్నట్లు ఏపీ జనగణన అధికారి జె. నివాస్ స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రణాళికలకు సెన్సస్ ప్రామాణికమని తెలిపారు. ప్రస్తుతం జరిగేది 16వ సెన్సస్ అని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 8వ సెన్సస్ అని నివాస్ వివరించారు. జనాభా గణన ఫిబ్రవరిలో ప్రారంభమవుతుందని, ఈ లోపు హౌస్ లిస్టింగ్ జరుగుతుందని స్పష్టం చేశారు. సెన్సస్ ప్రక్రియకు ప్రజలు పూర్తి సహకరించాలని కోరారు. ఎన్యూమరేటర్లకు అవసరమైన వివరాలు తప్పకుండా అందించాలని, ఇంటి నంబర్లు నమోదు చేసే ప్రక్రియకు ఎటువంటి అడ్డంకులు పెట్టొద్దని తేల్చిచెప్పారు. సెన్సస్ సమాచారం ప్రభుత్వ పథకాలకి కీలక ఆధారమని నివాస్ చెప్పారు. సెన్సస్‌కు అడ్డంకులు కల్పిస్తే క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. "కేంద్ర, రాష్ట్ర ప్రణాళికలకు సెన్సస్ ప్రామాణికం. - మిగతా3లో



## మన తలలపై వేలాడుతున్న కత్తి మనపైనే పడింది

- డీలిమిటేషన్‌పై భగ్గుమన్న తమిళనాడు సీఎం
- తమిళనాడు సహా దక్షిణాది రాష్ట్రాలకు చారిత్రక అన్యాయం వెల్లడి
- బీజేపీ భారీ మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వస్తుందని వ్యాఖ్య
- ఏప్రిల్ 16న నల్లజెండాలతో నిరసనకు పిలుపు

# తోడుగా ఉంటానన్న నమ్మిన వ్యక్తి కాలయముడై ఇల్లు తగలబెట్టాడు, తగిన న్యాయం చేయాలని బాధ్యత మహిళ ఆవేదన





**గుంతకల్లు ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి):** ఒంటరిగా ఉన్న మహిళకు తోడుగా ఉంటానని నమ్మబలికి మహిళకు తోడై చివరకు కాలయముడై ఇంటికి నిప్పు అంటించి మహిళను కాల్చివేయాలన్న సంఘటన గుంతకల్లు పట్టణంలో జరిగింది. వివరాళ్లకు వెళితే పట్టణం లోని దోనుముక్కల రోడ్డు నందుగల కాలనీలలో మధుబాల ముగ్గురు కొడుకు లతో మూడు సంవత్సరాలుగా ఒంటరిగా జీవిస్తున్నది. ఈమెకు పట్టణంలోని మోదీనాబాద్ కు చెందిన తన్వీర్ అనే వ్యక్తి మూడు సంవత్సరాల క్రితం పరిచయమై తోడుగా ఉంటా నని నమ్మించి కొంతకాలంగా ఆమెతో జీవనం సాగిస్తున్నాడు, గత సంవత్సరం నుంచి మధుబాలను మానసికంగా వేధిస్తూ ప్రతిరోజు తాగి వచ్చి కొట్టేవాడని, ఈ వివాదం తారా స్థాయికి చేరి మంగళ వారం రాత్రి మధుబాల ఇంటిలో ఉందనుకుని ఆమెను ఎట్టైనా హతమార్చా లనుకుని ఇంటికి పెట్రోల్ పోసి నిప్పంటించాడు అదృష్టవ శాత్తు మధుబాల ఆరోజు రాత్రి ఆమె ముగ్గురు పిల్లలు ఇంటిలో లేకపోవడంతో బ్రత కామని, ఇంట్లోని వంట సామాగ్రి, ఫ్రిడ్జ్, బట్టలు, వివిధ సామాగ్రి కాలిపోయాయని మధుబాల తెలిపారు. ఇంటికి నిప్పు అంటించిన తన్వీర్ పై రూరల్ పోలీస్ స్టేషన్ లో మధుబాల ఫిర్యాదు ఇవ్వడానికి పోతే రూరల్ పోలీస్ వారు మధు బాల ఫిర్యాదు తీసుకోకుండా ఆమె పై రూరల్ పోలీస్ వారు దురుసుగా ప్రవర్తించి ఫిర్యాదు తీసుకోము నిప్పు అంటించిన వ్యక్తి కనపడితే మా దగ్గరికి తీసుకొని రా అంటూ నిర్లక్ష్యం గా సమాధానం చెబుతూ నువ్వు వెళ్ళిపో అని మధుబాలను బెదిరించారు. బుధవారం మధుబాల కొంత మంది విలేకరులతో ఆమె గోడను పిల్లబోసుకొని తనకు తన్వీర్ నుంచి ప్రాణ రక్షణ కల్పించి న్యాయం చేయాలని లేని పక్షంలో నేను నా ముగ్గు రు పిల్లలతో సహా ఆత్మహత్య చేసుకుంటానని తన గోడును వెల్లబోసుకున్నారు.

# ఉపాధి కూలీలకు సౌకర్యాలు కనిపించాలని అఖిల భారత రైతు కూలి సంఘం డిమాండ్



**గుంతకల్లు ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి):** ఉపాధి కూలీలకు వేసవిలో రక్షణ కల్పించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ సభ్యులు రామాంజనేయులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం కసాపురం గ్రామ పరిధిలో ఉపాధి కూలీ లను కలిసి ఏ విధంగా పనులు జరుగుతు న్నాయి ఎండలు ఎక్కువగా ఉన్నందున టెంట్లు వెయ్యలే దు టాబ్లెట్లు గానీ త్రాగడానికి నీళ్లు కానీ సరిగా ఏర్పాట్లు చేయలేదని తెలుసుకోవడం జరిగింది. అదేవిధంగా ఎండలు ఎక్కువగా ఉన్నందు న ఉపాధి కూలీలకు సౌకర్యా లు కల్పించాలని కోరడమైన ది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అదేవిధంగా కొనసాగించాలని ఈ చట్టం సవరణ చేసి వి బి రామ్ జి పేరు మార్చడం వెంట నే విరమించు కోవాలి అని డిమాండ్ చేయడమైనది. గతంలో కేంద్రం 90 శాతం నిధులు కేటాయించేది ఇప్పుడు 60 శాతం కేంద్రం 40 శాతం రాష్ట్రాల భరించాలని కొత్త చట్టం చెబుతున్నది రాష్ట్రాలు ఇప్పటికే అప్పులు ఎక్కువైనవి లోటు బడ్జెట్ ఉన్నది కాబట్టి ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వమే 90% నిధు లు భరించాలి రాబోయే కాలం లో ఈ పథకాన్ని రద్దు చేయా లని కుట్రపూరితంగా కేంద్రం చేస్తున్నది పేద ప్రజల కడుపు కొట్టడానికి చూస్తున్నది పథకా నికి నిధులు కేంద్రమే భరించా , ప్రతి కూలికి 600 రూపాయలు ఇవ్వాలి ఈ చట్టాన్ని రైతులకు అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు జక్కన్న తదితరులు పాల్గొన్నారు.

# కాట్రేనికోనలో అన్నా క్యాంటీన్ ప్రారంభం





**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డా బీ ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండల కేంద్రం కాట్రేనికోనలో బుధవారంఅన్న క్యాంటీన్ ప్రారంభించిన ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు . పేద ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన భోజనం అందించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసిందని తెలిపారు. ముమ్మిడివరం ప్రధాన కేంద్రంలో ఇప్పటికే అన్న క్యాంటీన్ ప్రారంభించగా, ఇప్పుడు కాట్రేనికోనలో మరో క్యాంటీన్ ప్రారంభించడం ద్వారా పేదల ఆకలి తీర్చే దిశగా మరో ముఖ్యమైన అడుగు ముందుకు వేసిందని అన్నారు. అమలాపురం ఎంపీ గంటి హరీష్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.పేదలకు అందుబాటులో తక్కువ ధరలో భోజనం అందించడం ద్వారా వారి జీవితాల్లో మార్పు తీసుకురావడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని నాయకులు స్పష్టం చేశారు. భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాల్లో కూడా అన్న క్యాంటీన్స్‌ను విస్తరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం నిర్వహించే సభలను విజయవంతం చేయాలి

**సిద్దిపేట** : ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం నిర్వహించే సభలను విజయవంతం చేయాలనిజిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు. బుదవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హల్ లో ఏప్రిల్ 16 తేదీన నిర్వహించే మండల సభ ఏర్పాట్ల గురించి అందరూ జిల్లా అధికారులు, మండల స్థాయిలో ఎంపిడిఓ, తహసిల్దార్, ఏంఈఓ, మెడికల్ ఆఫీసర్, అగ్రికల్చర్, హౌసింగ్ పంచాయతీ రాజ్ ఏఈలు, ఏపిఎం, ఐసిడిసి ఇతర శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ జూమ్ సమావేశం ద్వారా దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రక్రియలో ఏప్రిల్ 2 న గ్రామసభలను విజయవంతం చేశారని అలాగే ఏప్రిల్ 16 వ తేదీన మండల సభల నిర్వహణ ఏర్పాట్లు సైతం పగడ్బందిగా చెయ్యాలని తెలిపారు. మండల సభల ఏర్పాట్లు, నిర్వహణ పూర్తి బాధ్యత ఎంపీడీఓ లదే మండల వివిధ శాఖల అధికారులందరితో కో- ఆర్డినేట్ చేసుకుని ప్రభుత్వ పథకాల అమలు గూర్చి మండల స్థాయిలో మంచి ఫోటో ఎక్సిబిషన్ ఏర్పాటు చెయ్యాలని తెలిపారు.ప్రభుత్వం 99 రోజుల కార్యక్రమంలో ఒక్కో వారం ఒక్కో థీమ్ కి కేటాయించారు. ఈ వారం థీమ్ అరైవ్- అలైవ్ గూర్చి రవాణా, పోలీస్ అధికారులతో ప్రతిజ్ఞ మరియు థీమ్ యొక్క ఉద్దేశం గూర్చి సభలో చర్చించాలని ఆదేశించారు.ఈ మండల సభల గురించి స్థానిక ఏంపి, ఏంఎల్ఏ, మార్కెట్ కమిటీ చైర్మన్లు, మండల ప్రజాప్రతినిధులను, అధికారులకు ఆహ్వానం అందించాలి.జిల్లా అధికారులు మీకు కేటాయించిన మండలాల్లో మండల సభలు నిర్వహణ ఏర్పాట్ల గూర్చి ఈ రోజు ముందస్తు సమావేశాలు నిర్వహించాలనీ ఆదేశించారు.ప్రభుత్వ పథకాలు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల, గృహలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరా మహిళ శక్తి బ్యాంక్ లింకేజి, వడ్డీలేని రుణాలు, ఇందిరమ్మ చీరలు పంపినీ, ఎన్ ఆర్ ఈ జీ ఎస్ లో చేపట్టిన పనులు, సన్నబియ్యం పంపిణీ, గ్యాస్ సిలిండర్ సబ్సిడీ, సన్న వడ్లకు బోనస్, రైతు భరోసా, రైతు రుణమాఫీ సంబంధించిన పూర్తి సమాచారాన్ని లబ్ధిదారుల నంబర్ మరియు ప్రభుత్వం అందజేసిన నిధుల గురించి తెలపాలి. అలాగే ప్రభుత్వ పథకాల అమలు గూర్చి స్టాల్ లను ఏర్పాటు చేసుకోవాలి.అలాగే నాచురల్ ఆర్గానిక్ ఫామింగ్ గూర్చి మీ మండలంలో ట్రైనింగ్ ఇచ్చిన అధికారులను వారిని పిలుచుకుని సభలో దాని గూర్చి ప్రజలకు తెలపాలని, అలాగే పంట మార్పిడి గురించి తెలియజేయాలని ఆదేశించారు. మండల కేంద్రాల్లో అనుకూలమైన ప్రదేశంలో సిట్టింగ్ అరేంజ్మెంట్, ఆడియో మైక్ సిస్టమ్, డ్రింకింగ్ వాటర్, బ్యానర్స్ లు ఏర్పాట్లు, పబ్లిసిటీ మెటీరియల్ జిల్లా అధికారులు అందజేస్తారని తెలిపారు.ఈ సభలో 16 వ తేదీన ఉదయం 10 గంటలకు సభ మొదలు పెట్టాలని, ఎజెండా ఐటమ్స్ వెల్ కం అడ్రస్, తెలంగాణ గీతం, వివిధ పథకాల అమలు గూర్చి ఆయా మండల అధికారులు బ్రీఫ్ గా మాట్లాడాలి. మీరు చేసిన ప్రోగ్రామ్ గురించి మొత్తం ప్రక్రియ డాక్యుమెంట్ చెయ్యాలని ఆదేశించారు.జూన్ 2 నుండి ప్రభుత్వం అమలు చేయబోయే కొత్త పథకాల గూర్చి మీ ద్వారా ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారు.ఏప్రిల్ 2 రోజున తీసుకున్న పలువురు అందజేసిన ఫిటిషన్ లను వెరిఫై చేసి వాటిని పరిగణనలోకి తీసుకొని వెరిఫై చెయ్యాలని ఆదేశించారు. అలాగే మండల సభల్లో ప్రజలు ఏదైనా పిటిషన్లు ఇచ్చిన స్వీకరించి పరిష్కరించాలని ఆదేశించారు.

## ఇంటర్ ఫలితాలలో విజయ దుందుభి మోగించిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు

**బుట్టాయగూడెం ఏప్రియల్ 15 (ప్రజాజ్యోతి):-** బుట్టాయగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ 2025-26లో ప్రథమ,ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు బుధవారం వెలువడిన ఫలితాలలో విజయ దుందుభి మోగించారు.ఈ సందర్భంగా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మొదటి సంవత్సరం జనరల్ కోర్సులలో68 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 40 మంది ఉత్తీర్ణులై 59% సాధించారని అన్నారు.మొదటి సంవత్సరం ఒకేషనల్ కోర్సులలో 89 మంది పరీక్షలు వ్రాయగా 73 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 86% సాధించారన్నారు.రెండవ సంవత్సరం జనరల్ కోర్సులలో 96 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 64 మంది ఉత్తీర్ణులై 66% సాధించారన్నారు.రెండవ సంవత్సరం ఒకేషనల్ కోర్సులలో 72 మంది పరీక్షలకు హాజరు కాగ 66 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 92% సాధించారన్నారు.రెండవ సంవత్సరం జనరల్ కోర్సులలో కళాశాల టాపర్లగా 1000 మార్కులకు గాను బొందల మోహన్ 924,బేతి జెస్సీ 846,మాడే అనిత 846 మార్కులు సాధించారన్నారు.మొదటి సంవత్సరం జనరల్ కోర్సులలో 470 మార్కులకు గాను జెడి చందన 428(91%),ఎన్ నాగ జ్యోతి 401(88%),ఎమ్ శ్రీదేవి 407(86%) సాధించారన్నారు.రెండవ సంవత్సరం ఒకేషనల్ కోర్సులలో కాలేజి టాపర్లగా 1000 మార్కులకు గాను నిమ్మల ప్రవల్లిక (ఎమ్మెల్టి) 976 (97.6%),కంగాల సింధు(ఎమ్మెల్టి) 940 (94%),ఈసంపల్లి అర్చన(ఎంపిహెచ్ డబ్ల్యు)937 (93.7%),మొదటి సంవత్సరం ఒకేషనల్ కోర్సులలో కాలేజీ టాపర్స్ గా 500 మార్కులకు గాను గుండి సమీరా(సి ఎస్సి) 483 (96.6%),పెనుబల్లి సమీరా(ఎమ్మెల్టి) 471 (94.2%),ధర్మల లావణ్య 470(94.2%),నడపాల శ్రీలక్ష్మి(సిఎస్సి) 470 (94%) సాధించారని ఆయన తెలిపారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులతో పాటు పలువురు అభినందించారు.

## మహిళల భద్రత మనందరి బాధ్యత

**అసాంఘిక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**ఎటపాక సిఐ కన్నపరాజు,ఎస్సై అప్పలరాజు**



**ఎటపాక, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):** మహిళల రక్షణే ప్రధాన ధ్యేయంగా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందని, మహిళల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎటపాక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. కన్నపరాజు, ఎస్సై జి. అప్పలరాజు తెలిపారు. బుధవారం మండలంలోని చోడవరం గ్రామంలో ఎటపాక పోలీస్ యంత్రాంగం ఆధ్వర్యంలో "మహిళల భద్రత మన బాధ్యత" అంశంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సిఐ కన్నపరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు, యువతులు వేధింపులకు గురికాకుండా షీ టీమ్స్ మరియు స్థానిక పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతున్నారని తెలిపారు. మహిళలపై అసభ్య ప్రవర్తన, వేధింపులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్మార్ట్‌ఫోన్ వినియోగంలో యువతులు జాగ్రత్తగా ఉండి సైబర్ నేరాల నుంచి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎస్సై అప్పలరాజు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో మహిళలు భయపడకుండా పోలీసులను సంప్రదించాలని కోరారు. ప్రతి మహిళా తమ స్మార్ట్‌ఫోన్‌లో దిశ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని, ఆపద సమయంలో ఒక్క బటన్ నొక్కితే పోలీసులు తక్షణమే స్పందిస్తారని వివరించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100కు సమాచారం అందించాలని సూచించారు. గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం ఎంతో అవసరమని పోలీసులు పేర్కొన్నారు. బాల్య వివాహాలు వంటి సామాజిక రుగ్మతలను నివారించడంలో మహిళా సంఘాలు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది, టీడీపీ నాయకులు మాచినేని రాజేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బైండోవర్ నిబంధనలు ఉల్లాగన వ్యక్తి ని అరెస్ట్ చేసిన 1 టౌన్ పోలీసులు



**ఏప్రిల్ 15 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-** అనంతపురంకు చెందిన షేక్ షమీర్, వయస్సు బైండోవర్ నిబంధనలు.ఉల్లంఘించడంతో అరెస్టు చేసిన స్థానిక 1 టౌన్ పోలీసులు... ఏడు రోజుల పాటు రిమాండ్ జిల్లా జైలుకు తరలించారు. ఇతను గతములో మర్డర్ కేసులో మరియు ఇతర వ్యక్తులను దాడి చేసిన విషయంలో ముద్దాయి గా ఉండి అనంతపురం 1 టౌన్ పోలీస్ స్టేషన్లో రౌడీషీటర్ కలిగి ఉన్నాడు.ఈ నేపథ్యంలో తిరిగి అతను నేరాల జోలికెళ్లకుండా 04.11.2025 వ తేదీన అనంతపురం వీ=ా వారి వద్ద బైండోవర్ చేసినారు.సదరు బైండోవర్ కేసు నిబంధనలు ఉల్లంఘించి తిరిగి 06.11.2025 వ తేదీ న దాడికి పాల్పడినాడు.బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన ఇతనిని ఆనంతపురము మండల మేజిస్ట్రేట్ ఐ. రాజా గారి ముందు హాజరు పరచగా వచ్చే నెల 07 రోజులు రిమాండ్ విధించారు.మండల మేజిస్ట్రేట్ గారి ఉత్తర్వులు మేరకు షేక్ షమీర్, ను అనంతపురము జిల్లా జైలుకు తరలించారు.ఇతరులతో గోడవపడుతూ దాడులకు పాల్పడితే ఈ చర్యలు కనువిప్పుగా నిలుస్తాయని ఆనంతపురము 1 టౌన్ ఇన్స్పెక్టర్ +. వెంకటేశ్వర్లు గారు తెలిపారు.

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా యనమల సుధాకర్ నియామకం




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీలో పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడుని రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గా నియమించినట్లు యనమల సుధాకర్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం కష్టపడిన వారిని గుర్తిస్తూ రాష్ట్ర పోలిట్ బ్యూరో కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని అందులో రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శిగా నన్ను ఎన్నుకోవడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ కోసం పార్టీ బలోపేతం కోసం నా వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు, పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసులు, తెలుగుదేశం నాయకులకి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

# కడప మున్సిపల్ కార్మికుల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా




**కడప ప్రజా జ్యోతి (ప్రతినిధి) ఏప్రిల్ 15** కడప నగరంలోని ఓల్డ్ రిమ్స్ కార్యాలయ ప్రాంగణంలో కడప నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మున్సిపల్ సానిటరీ వర్కర్స్ నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అంబేద్కర్ జీవిత చరిత్ర ఫోటో ప్రదర్శనను సందర్శించారు. బాబాసాహెబ్ జీవితంలోని ముఖ్య ఘట్టాలను ప్రతిబింబించే ఈ ఎగ్జిబిషన్ ఎంతో స్ఫూర్తిదాయకమని అభిప్రాయపడ్డారు. సమాజానికి సేవ చేస్తున్న సానిటరీ కార్మికులు ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని పేర్కొను. అంబేద్కర్ ఆశయాల ప్రకారం ప్రతి పేదవాడికి న్యాయం జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.

## మెలియాపుట్టి ఎస్టీ వీధిలో డ్రైనేజీ మరియు సీసీ రోడ్డు మరమ్మతులు.........



**మెలియాపుట్టి (ప్రతినిది )ప్రజా జ్యోతి ఏప్రిల్ 15** మెలియాపుట్టి మండల కేంద్రంలో గల ఎస్టీ వీధి నందు డ్రైనేజీ మరియు సిసి రోడ్డు పాడైనందున, అక్కడ నివసిస్తున్న ప్రజలు స్థానిక టిడిపి నాయకుడు ఎరుసు శ్రీనివాసరెడ్డి కి తెలియజేయగా , వెంటనే స్పందించి సీసీ రోడ్డు మరియు కాలువ మరమ్మత్తులు తన సొంత నిధులతో చేపట్టి తన ఉదారతను చాటుకున్నారు.దీంతో అక్కడ నివసిస్తున్న ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ, కృతజ్ఞతలు తెలిపారు. ఎరుసు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఇంకా కూడా గ్రామ అభివృద్ధికి ఎటువంటి సాయం కావాలన్నా చేస్తానని చెప్పారు.

## నూతన వదువరులను ఆశీర్వదించిన మాజీ ఏమ్మేల్యేగంగుల బిజేంద్రరెడ్డి



**నంద్యాల ఎప్రిల్ = 15 ప్రజాజ్యోతి** నంద్యాల జిల్లాలోని శిరివెళ్ళ మండలం, మహాదేవపురం గ్రామంలో షేక్ హుస్సేన్ భాష గారి కుమారుని వలీమ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ శాసనసభ్యులు శ్రీ గంగుల బ్రిజేంద్రారెడ్డి ఈ కార్యక్రమంలో గంగుల అబిమానులు వైసీపి నాయకులు తదితరులు పాల్గోన్నారు

## 41 కాంటూరు లో నరసింగ పేట గ్రామాన్ని కలపాలని ఐటీడీఏ ఎదుట ధర్నా



**చింతూరు ఏప్రిల్ 15,ప్రజాజ్యోతి** 41 కాంటూరు లో తమ గ్రామాన్ని కలపాలని ముకునూరు పంచాయతీ లోగల నరసింగ పేట గ్రామస్తులు ఐటీడీఏ ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఆ వినతి పత్రంలో 2018 మార్చ్ నెలలో వ్యవసాయ భూములను సర్వే చేయడానికి ఒక గ్రామ సభ అధికారులు నిర్వహించారని, 2018 సెప్టెంబర్ నెలలో నోటిఫికేషన్ జారీ చేశారని ఆ నోటిఫికేషన్ పై అభ్యంతరాలు వచ్చిన కారణంగా సవరణలు చేసి అక్టోబర్ నెలలో మరో నోటిఫికేషన్ ఇచ్చారని పేర్కొన్నారు.ఇప్పటివరకు భూముల నష్టపరిహారం కానీ, పునరావాసం అందలేదని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు కారణంగా సంభవిస్తున్న వరదలు, బ్యాక్ వాటర్ కారణంగా భూములన్ని మునిగిపోయి తమకు జీవనోపాధి లేకుండా పోతుందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న తన కుటుంబాలకు 8 సంవత్సరాలుగా జీవనోపాధి కి దూరమయ్యామని, వరదల మధ్య చిక్కుకున్న తమ దీనమైన జీవితాలను కాపాడవలసిందిగా, దయగల జిల్లా ఉన్నతాధికారులు తమను పేదరికపు కోరలు నుండి, గౌరవ ప్రధమైన జీవితం గడపడానికి అర్హత ఉన్న పునరావాసం, భూములకు నష్టపరిహారం అందించడం ద్వారా న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నరసింగ పేట గ్రామస్తులు, మహిళలు, పురుషులు, పిల్లలతో సహా పాల్గొన్నారు.

## పండుగల పేదల ఆకలి తీర్చే 'అన్నా క్యాంటీన్' ప్రారంభం

**అందరికీ ఆహారం....రూ.5 కే నాణ్యమైన భోజనం**

**భోజనం మాత్రమే కాదు.. సామాన్యుడికి ప్రభుత్వం అందిస్తున్న భరోసా అన్నా క్యాంటీన్**

**--- వైకుంతం జ్యోతి**



**ఆలూరు/హోళగుంద, ఏప్రిల్ 15, ప్రజా జ్యోతి న్యూస్ –** పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అన్నా క్యాంటీన్' బుధవారం ఆలూరు పట్టణంలో ప్రారంభోత్సవం పండగల జరిగింది.ఆలూరు టీడీపీ ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి అన్నా క్యాంటీన్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ పేదవాడి కడుపు నింపడమే పరమావధిగా అన్నా క్యాంటీన్లు మళ్ళీ ప్రజల చెంతకు వచ్చాయనీ, ఇది కేవలం భోజనం మాత్రమే కాదు.. సామాన్యుడికి ప్రభుత్వం అందిస్తున్న భరోసా అని అన్నారు. కేవలం 5 రూపాయలకే నాణ్యమైన, రుచికరమైన భోజనం.పేద మరియు మధ్యతరగతి ప్రజలకు, నిత్యకూలీలకు ఈ క్యాంటీన్ ఎంతో ఆసరాగా నిలవనుందని పేర్కొన్నారు.ప్రజల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని,అన్నా క్యాంటీన్ ద్వారా ఆకలి లేని సమాజాన్ని నిర్మించే దిశగా ఇది ఒక గొప్ప అడుగు అని వైకుంఠం జ్యోతి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ లో 984/1000 మార్కులు సాధించిన తిప్పలూరు ప్రణీత



**ప్రజా జ్యోతి న్యూస్, చెన్నూరు, ఏప్రిల్15.** చెన్నూరు మండలంలోని కనపర్తి కనపర్తి గ్రామానికి చెందిన తిప్పనూరు లక్ష్మి, రమణ, కుమార్తె తిప్పలూరు ప్రణీత 984 /1000మార్కులు సాధించి ప్రతిభ కనబరిచింది .గతంలోపదో తరగతి లో584/600 మార్కులు సాధించింది నారాయణ కాలేజీ. ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీ లో465/ 470 మార్కులు సాధించింది. విద్యాభ్యాసము నారాయణ కాలేజీలో( తిరుపతి) జరిగింది. మొదటినుంచి మంచి ప్రతిభ కనబరుస్తూ వస్తుంది. గ్రామస్తులు మంచి మార్కులు సాధించడం పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, లెక్చరర్లు, బంధు మిత్రులు ,హర్షం వ్యక్తం చేశారు.

## నేడు పాత్రికేయుల సమావేశం



**బనగానపల్లె ఎప్రిల్ = 15 ప్రజాజ్యోతి ప్రతినిది** నేడు అనగా 16-04-2026 వ తేదీ గురువారం ఉదయం 9-00 గంటలకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారి స్వగృహం నందు మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుంది. కావున ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు అందరూ తప్పక హాజరు కావలయును.అని కోరడమైనది

# తెలుగుదేశం పార్టీ తొలి మహిళా జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**నంద్యాల ఎప్రిల్ = 15 ప్రజాజ్యోతి** తెలుగుదేశం పార్టీకి తొలి మహిళా జాతీయ ప్రధాన కార్యదర్శిగా నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరిని టీడీపీ ప్రకటించడం, పార్లమెంట్ లో మహిళా రిజర్వేషన్ బిల్లు సవరణకు ముందు ఒక పెద్ద సందేశం ఇచ్చినట్లయింది. తెలుగుదేశం పార్టీలో భారీ మార్పులో భాగంగా, టీడీపీ తన తొలి మహిళా జాతీయ ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ బైరెడ్డి శబరిని అధికారికంగా ప్రకటించారు. మంత్రి నారా లోకేష్ టీమ్ లోకి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి. తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రసిడెంట్ గా రాష్ట్ర మంత్రి, నారా లోకేష్ ను ప్రకటించి, నారా లోకేష్ టీం లోకి తొలి మహిళా జాతీయ ప్రధాన కార్యదర్శి గా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని నియమించడం ప్రత్యేకం.నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరిని టీడీపీ జాతీయ ప్రధాన కార్య దర్శిగా నియమిస్తూ టీడీపీ అధిష్టానం బుధవారం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు టీడీపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు. నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి కీలక పదవి వరించడంతో నంద్యాల పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో డాక్టర్ బైరెడ్డి శబరి అనుచరులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన కార్యదర్శిని ప్రకటించింది. ఎంపీ రామ్ మోహన్ నాయుడు, కిలారు రాజేష్లతో పాటు డాక్టర్ బైరెడ్డి శబరిని జాతీయ ప్రధాన కార్యదర్శిగా ప్రకటించారు.

# సెలవులు ఇవ్వకముందే అడ్మిషన్ ల వేటలో ప్రయివేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు



**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)** వేసవి సెలవులు ఇంకా ఇవ్వకముందే జిల్లా వ్యాప్తంగా వున్న కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు టీచింగ్ సిబ్బందితో అడ్మిషన్ల వేట కొనసాగిస్తున్నారని ఇది తప్పుఅని తెలిసిన విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడంలేదని జిల్లా కన్వీనర్ బి, అనిల్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ ఒకవైపు రాష్ట్రప్రభుత్వం ఎండల తీవ్రత ఎక్కువగావుందని చిన్నపిల్లలు పెద్దలు అందరు జగ్రత్తగాఉండాలని ప్రభుత్వం సూచిస్తుంటే జిల్లా వ్యాప్తంగా వున్న ప్రయివేటు కార్పొరేటు విద్యాసమస్థల యాజమాన్యాలు తమసిబ్బందితో అడ్మిషన్లు తీసుకురావాలని టార్గెట్ పెట్టి మరి తిప్పుతున్నార న్నారు. ఇప్పుడే. ఐఐటీ జీజుజు. చీజుజు కోచింగ్ లు ఇస్తాము. స్పోర్ట్స్. పజిల్స్, మైండ్ గేమ్స్ వంటివి. నేర్పిస్తాము అంటూ అలాగే. ఒక్కో కోర్స్ కు ఇంతఫీజ్ అని. పెట్టారని. ఇందుకు. పాంప్లేట్స్ కూడ విడుదలచేసారని. ఈ విషయం విద్యాశాఖ అధికారులకు తెలియదా లేక తెలిసిన. మామూళ్ళ. మత్తులో మరిచారా అని వారన్నారు. అలాగే ఎటువంటి పరిమిషన్‌లు లేకున్నా రేకుల షెడ్లు వున్నా స్కూల్ కు సరిపడ గ్రౌండ్ లేకున్నా సంబంధిత అధికారుల పర్మిషన్ లు లేకున్నా స్కూల్ లు. రక రకాల కోచింగ్ లు ఇస్తామని యదేచ్ఛగా నడుపుకోండి అంటూ విద్యా శాఖ అధికారులు రెడ్ కార్పేట్ పరిచి దోచుకోండి అనే చందంగా మారారని అయన అన్నారు. విద్యా శాఖ అధికారులు అడ్మిషన్‌ల రూపంలో టీచింగ్ సిబ్బందిని వేధిస్తున్న కరెస్పాండంట్లపై చట్టపరమైన చర్యలు. తీసుకోవాలని లేని పక్షంలో ఏఐఎస్ఎ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించి ప్రత్యక్షంగా అస్మిషన్లు నిర్వహిస్తున్న. వారి పాంప్లెట్ తో సహా తీసుకుని విద్యా శాఖ అధికారుల నిర్లక్ష్యాన్ని ఉన్నత విద్యా అధికారుల దృష్టికి తీసుకు పోతాం అని అన్నారు.

## పట్టు రైతులతో కలెక్టర్ ప్రత్యేక సమావేశం.....

**అనంతరం కలెక్టర్ కి రైతులు వినతి**



**చింతూరు. ఏప్రిల్ 15.ప్రజాజ్యోతి** చింతూరులోని టిడిఎలో బుధవారం జరిగే గ్రీవెన్స్ కి విచ్చేసిన పోలవరం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పట్టు రైతులతో ప్రత్యేకఎ సమావేశం నిర్వహించి పట్టు పరిశ్రమ రైతులు సమస్యలు, వారికి రావాల్సిన బకాయిల గురించి సుమారుగా 30 నిమిషాలు పాటు అడిగి తెలుసుకున్నారని కొక్కెరపాటి రవీంద్ర తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టు పారిశ్రమ రైతులు కు రావలసి బకాయిలు చెల్లిస్తామని అదేవిధంగా కోటి నలభై లక్షలు కూలి వేతనం గురించి పట్టు పారిశ్రామికు సంబంధించి అడిషనల్ డైరెక్టర్ తో కలెక్టర్ స్వయంగా చరవాణి (ఫోన్ లో) మాట్లాడి బకాయిల గురించి అడిగి తెలుసుకుని తక్షణమే పట్టు పారిశ్రమ రైతులు, కూలీల బకాయిలు ఇతర చెల్లింపులు 1.47 లక్షలు విడుదల చేసే విధంగా అడిషనల్ డైరెక్టర్ తో మాట్లాడారు .అదేవిధంగా 3.80 లక్షలు పైచిలుకు పట్టు కాయలని చత్తీస్గడ్ రాష్ట్రం లో పట్టు కాయలు కొనే కాంట్రాక్టర్లను సమాచారం అందించామని వారిని పిలిపించి తక్షణమే వాటిని వేలం పాట పెట్టి ఆ డబ్బులు చెల్లిస్తామని భవిష్యత్తులో ఏటువంటి సమస్య ఎదురుగా కాకుండా రాష్ట్ర ప్రభుత్వంతో స్వయంగా మాట్లాడి సమస్య తావు లేకుండా కృషి చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ సమస్య త్వరగా పరిష్కారం కాకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని పట్టు రైతులు ఈ సందర్భంగా కలెక్టర్ కు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పట్టు రైతులు, కూలీలు పట్టు చీర కట్టు ట్రైనర్లు ప్రయివేట్ గ్రానైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ పంచాయతీ సేవలు ప్రజలకు సక్రమంగా అందాలి

**జిల్లా స్వర్ణ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్**

**చింతూరు ఏప్రిల్,15 ప్రజాజ్యోతి** ప్రజలకు సంతృప్తికర స్థాయిలో సేవలు అందించడానికి స్వర్ణ గ్రామ పంచాయతీ వ్యవస్థను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిందని, గిరిజన ప్రాంత లక్ష్యం నెరవేరాలంటే గ్రామ సచివాలయం సిబ్బంది నిబద్ధతో పనిచేయాలని జిల్లా స్వర్ణ గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. బుధవారం స్థానిక గ్రామ సచివాలయం ఆకస్మికంగా తనిఖీ చేసిన శ్రీనివాస విశ్వనాథ్ ప్రజలకు అందుతున్న సేవల పురోగతిపై ఆరాతీసి సమీక్షా నిర్వహించారు. సందర్భంగా మనమిత్ర యాప్ ద్వారా అందుతున్న సేవలపై గిరిజనులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం మిస్సింగ్ డేటా, సిటిజెన్ ఈ.కె.వై.సి, పాఠశాలలు తనిఖీ, సిబ్బంది హాజరు తదితర అంశాలుపై సమీక్షా నిర్వహించి సిబ్బందికి పలు సూచనలు చేసారు. జలధార కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ ఆదేశాలు మేరకు అధికారులు, త్రాగునీటి సంఘాల సభ్యుల సమాన్వయంతో పోలవరం జిల్లాలో జలధార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా స్వర్ణ గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు.





జిల్లాలో కలెక్టర్ అధ్యక్షతన, మండల స్థాయిలో ఎంపీడీఓ అధ్యక్షతన అధికారులతో సమన్వయ కమిటీ ఏర్పడిందని, భూగర్భ జలాలు పెంచే విదంగా వందరోజులు ప్రణాళికలో భాగంగా గ్రామాలలో ఇంజనీరింగ్ అధికారులు, నీటి సంఘ సభ్యులు పనులు గుర్తించి కలెక్టర్ ఆమోదనికి పంపాలని సూచించారు. దీనికోసం వందరోజులు ప్రణాళిక అమలు కోసం ప్రభుత్వం జిఓ 10 విడుదల చేసిందని అన్నారు. దానిలో భాగంగా ఏప్రిల్ 6 నుంచి ఏప్రిల్ 15 వరకు పనులు గుర్తింపు, ఏప్రిల్ 16 నుంచి ఏప్రిల్ 20 వరకు గుర్తించిన పనులు ఆమోదం, ఏప్రిల్ 21 నుంచి 09 జులై అంటే 80 రోజులలో ఆమోదించిన పనులను గ్రామాలలో అధికారులు పనులు చేపట్టి వర్షాకాలం ముందు పూర్తి చేసి భూగర్భ జలాలను పెంచాలని అన్నారు. ప్రభుత్వం లక్ష్యం మేరకు ప్రతి నీటిబొట్టును వినియోగంలోకి తీసుకురావాలని దానిలో భాగంగా చెరువులు, కాలువలు పునరుద్దరణ తదితర పనులు చేపట్టానున్నామని జిల్లా స్వర్ణ గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ జి.మోహన్, డిజిటల్ అసిస్టెంట్ విజయలక్ష్మి ఇంజనీరింగ్ అసిస్టెంట్ లక్ష్మణ్ సచివాలయం సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అద్భుతమైన ప్రతిభ!...

అబ్దుల్ కలాం విద్యార్థినీ విద్యార్థులకే సాధ్యం!..
అబ్దుల్ కలాంస్కూల్లో ఘనంగా గ్రాద్యుయేషన్ డే(సెరెమెనీ)లో!..
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హాక్కులరక్షణ కమీషన్ సభ్యులు ఉండవల్లి గాంధీబాబు!..











**వి.ఆర్.పురం,ఏప్రిల్15(ప్రజాజ్యోతి ప్రతినిధి)**అద్భుతమైన ప్రతిభ అసాధారణమైన డెలిగేషన్ ఒక్క అబ్దుల్ కలాం పాఠశాల (స్కూల్) విద్యార్థినీ విద్యార్థులకే సాధ్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల రక్షణ కమీషన్ సభ్యులు ఉండవల్లి గాంధీబాబు, స్పష్టంచేశారు. బుధవారం అబ్దుల్ కలాం పాఠశాలలో (స్కూల్లో) గ్రాద్యుయేషన్ డే(సెరమనీ) కార్యక్రమం అబ్దుల్ కలాం,పాఠశాల ప్రిన్సిపాల్ మాదిరెడ్డి రామలక్ష్మి, అధ్యక్షతన చీఫ్ గెస్టుగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హాక్కుల రక్షణ కమీషన్ సభ్యులు ఉండవల్లి గాంధీబాబు, విచ్చేసి ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ, తల్లిదండ్రులు బాలలకు స్వేచ్ఛ ఇవ్వాలని, వారిహక్కులను కాపాడాలని, ఉపాధ్యాయులు విద్యార్థులతో స్నేహపూర్వకంగా ఉంటూ విద్యబోధించాలని, సూచించారు. బాలల హక్కులకు ఎటువంటి భంగంకలగకుండా చూడాలని వారికి అండగా కమిషన్ ఉంటుందని తెలిపారు. ఈఅబ్దుల్ కలాం,పాఠశాల వాతావరణం ఆటస్థలం, విద్యార్థినీ విద్యార్థుల ప్రతిభ, అద్భుతంగా ఉందని ,వారికీ విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ,ఆయన ప్రశంశించారు. ఏజెన్సీలో అంచనాలను మించి విద్యార్థినీ విద్యార్థులను తీర్చిదిద్దినతీరు బాగుందని ప్రశంసలు కురిపించారు. ఆయన చేతులమీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. స్కూల్ కరెస్పాండెంట్ ఎం.డి.సాదత్ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల మధ్య సత్సంబంధాలు, సహాయ సహకారాలు ఉంటేనే విద్యార్థులు ఉన్నతస్థాయికిఎదిగి ఆ పాఠశాలకు మరియు తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురాగలరని,ఈ గిరిజన మారుమూల ప్రాంతంలో కార్పొరేట్ స్థాయి విద్యని అందించడమే కాకుండా పిల్లల్ని ప్రోత్సహించే ఉద్దేశ్యంతో కార్పొరేట్ స్థాయిలోగ్రాద్యుయేషన్ డే లాంటి కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి మరొకఅతిధిగా విచ్చేసిన అశ్వరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు లొల్ల శివసాయి ప్రసాద్, మాట్లాడుతూ ఈ మారుమూలప్రాంతంలో కార్పొరేట్ స్థాయిలో గ్రాద్యుయేషన్ డే నిర్వహించడం చాలా గొప్ప విషయంమని ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ పిల్లల్ని ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యానికి అభినందనలు తెలియచేస్తూ, తల్లిదండ్రులు పిల్లల్లో ఉన్న లోటు పాట్లును గుర్తించి ఉపాధ్యాయులతో మాట్లాడటంవల్ల పిల్లలనైపుణ్యాల మెరుగుకు ఉపాధ్యాయులుకృషి చేయగలరని తెలియచేసారు. అనంతరం విద్యార్థులకు గ్రాద్యుయేషన్ సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగింది. అదేవిధంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ శ్రేయోభిలాషి ఎస్. కె సర్ఫరాజ్,మాదిరెడ్డి ధర్మారావు, ఉపాధ్యాయులు రమ్య లహరి అశ్విని దుర్గాభవాని సుధారాణి, సాయిదుర్గ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరోసభ్యునిగా రాష్ట్ర మంత్రివర్యులు బీసీ జనార్ధన్ రెడ్డి




**బనగానపల్లె ఎప్రిల్ = 15 ప్రజాజ్యోతి ప్రతినిది** తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యునిగా రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ బీసీ జనార్ధన్ రెడ్డి నియమితులైన సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో బుదవారం సాయంత్రం 5:00 గంటలకు బనగానపల్లె పట్టణంలోని టిడిపి పార్టీ కార్యాలయంలో కేకుకట్ చెసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో టి డీపి నాయకులు బీసీ అబిమానులు పెద్దఎత్తున పండుగా వాతవరుణంగా ఏర్పడింది మంత్రి గారికి అబినందనలు తెలిపారు

# పేదింట్లో మెరిసిన ఆణిముత్యం... ఇంటర్ ఫలితాల్లో ముస్కాన్ ప్రభంజనం



**హోళగుంద, ఏప్రిల్ 15,ప్రజా జ్యోతి న్యూస్ –** చదువుకు పేదరికం అడ్డుకాదని, పట్టుదల ఉంటే ఆకాశమే హద్దుగా రాణించవచ్చని హోళగుంద ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని సి.ముస్కాన్ నిరూపించింది. బుధవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఆమె అసాధారణ ప్రతిభ కనబరిచి అందరి దృష్టిని ఆకర్షించింది. వివరాల్లోకి వెళ్తే హోళగుంద జూనియర్ కళాశాలలో బైపిసి ద్వితీయ సంవత్సరం చదువుతున్న సి.ముస్కాన్, తన అద్భుత ప్రతిభతో 1000 మార్కులకు గాను 970 మార్కులు సాధించి కళాశాల టాపర్గా నిలిచింది. ఒక గ్రామీణ ప్రాంత ప్రభుత్వ కళాశాలలో చదువుతూ ఇంతటి ఉత్తమ ఫలితాలు సాధించడం విశేషం. ముస్కాన్ తండ్రి సుబాన్ గ్రామాల్లో దినుసుల వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. తల్లి అఖిల గృహిణి. తండ్రి కష్టాన్ని కళ్లారా చూసిన ముస్కాన్,ఎలాగైనా ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలనే లక్ష్యంతో కష్టపడి చదివి ఈ విజయాన్ని అందుకుంది. అత్యంత సాధారణ, పేద కుటుంబం నుండి వచ్చినప్పటికీ, క్రమశిక్షణతో చదివి ఈ ఘనత సాధించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చు అనడానికి ముస్కాన్ ఒక రోల్ మోడల్ గా నిలిచింది. ముస్కాన్ విజయం తోటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని స్థానికులు ప్రశంసిస్తున్నారు. అగ్రికల్చర్ బిఎస్సీ చదివి రాణించాలని ఉందని విద్యార్థిని ముస్కాన్ తెలిపింది. భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు.

## సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ధన్యవాదములు.



**నంద్యాల ఎప్రిల్ = 15 ప్రజాజ్యోతి** తెలుగుదేశం పార్టీ బుధవారం అధికారికంగా ప్రకటించిన పార్టీ పదవుల్లో తనకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా సేవ చేసే అవకాశాన్ని కల్పించినందుకు తెలుగుదేశం పార్టీ కి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నాననీ, ఈ బాధ్యతను నాపై నమ్మకంతో అప్పగించిన టీడీపీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు, అలాగే జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. టీడీపీ బలోపేతం కోసం, ప్రజల సేవ కోసం పూర్తి నిబద్ధతతో, కృషితో ముందుకు సాగుతానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు

## రైతు సేవా కేంద్రం పూర్తయ్యేదెన్నడో????



**మెలియాపుట్టి (ప్రతినిది ) ప్రజా జ్యోతి ఏప్రిల్ 15** గత ప్రభుత్వ జగన్మోహన్ రెడ్డి హయాంలో మంజూరైన ప్రభుత్వ భవనాలు (సచివాలయాలు, రైతు సేవా కేంద్రాలు, బల్క్ మిల్క్ సెంటర్లు, వెల్నెస్ సెంటర్లు ) నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో అసంపూర్తిగా నిలిపివేయడం జరిగింది. ఇందులో చాలా భవనాలు తుదిదశకు చేరుకున్నప్పటికీ, నిరుపయోగంగా పడి ఉన్నాయి. స్థానిక మండల కేంద్రంలో గల రైతు సేవా కేంద్రం పనులు దాదాపు 90 శాతం వరకు పూర్తయ్యాయి. గుత్తేదారుకు బిల్లులు పెండింగ్ ఉండడం వల్ల పూర్తి చేయకుండా నిలిపివేశారు. ఈ ప్రభుత్వం ఇలాంటి నిర్మాణాలపై దృష్టి పెట్టి, ఉపయోగంలోకి తీసుకురావాలని, ప్రజలు కోరుకుంటున్నారు.

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన కస్తూర్బా పాఠశాల విద్యార్థిని

**963 మార్కులు సాధించిన జి.మధులత**




**ఆళ్లగడ్డ ఎప్రిల్ = 15 ప్రజాజ్యోతి ప్రతినిది** ఆళ్లగడ్డ నియోజకవర్గలోని శిరి వెళ్ళ మండలంలో విద్యార్థిని ప్రతిభ ప్రతిభావంతంగా వెలుగొందింది. ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల్లో 963 మార్కులు సాధించి గుర్రాల మధులత టాప్ర్యాంక్ సాధించింది. శిరి వెళ్ళ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఇంటర్మీడియట్ విద్యనభ్యసిస్తున్న మధులత ఈ ప్రతిభను కనబరిచింది. సాధారణ కుటుంబా నికి చెందిన ఈ విద్యార్థిని తన కృషి పట్టుదలతో ఉన్నత ఫలితాలు సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచింది. మజరా గ్రామమైన ఖాదర బాదరా గ్రామానికి చెందిన బ్రహ్మయ్య కుమార్తె అయిన మధులత చిన్నప్పటి నుంచే చదువులో ప్రతిభ చూపుతూ వస్తోంది. తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంతో నిరంతరం కృషి చేసి ఈ విజయం సాధించినట్లు మధులత తెలిపారు. మధులత సాధించిన ఈ విజయం పాఠశాలకు గ్రామానికి గర్వకారణమైంది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు స్థానిక ప్రజాప్రతినిధులు మధులతను అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి మంచి స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఇలాంటి గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కష్టపడి ఉన్నత ఫలితాలు సాధించడం ద్వారా ఇతరులకు ప్రేరణగా నిలుస్తున్నారని విద్యావేత్తలు పేర్కొన్నారు.

## కుక్క కాటుకు వ్యాక్సిన్ తప్పనిసరి... కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి..

వైద్య, ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్న సి హెచ్ ఓ..



**చాగలమర్రి , ఏప్రిల్ 15( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** కుక్క, పాము, తేలు తదితర విషపూరితమైన జంతువులు క్రిమి కీటకాలు కరిస్తే వ్యాక్సిన్ తప్పక వేయించుకోవాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి తెలిపారు. బుధవారం మల్లెవేముల గ్రామంలో సచివాలయం వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుక్క కాటు ఏమి కాదని నిర్లక్ష్యం చేస్తే రేబిస్ గా మారి మరణం సంభవిస్తుందన్నారు. కుక్క కరిచిన వెంటనే సబ్బుతో కడిగి సంబంధిత ప్రాథమిక వైద్యశాలలో వైద్యులు సూచించిన మేరకు ఇంజక్షన్లు వేయించుకోవాలన్నారు. కుక్క లాలాజలం రక్తంలో చేరి రేబిస్ గా మారుతుందని తెలిపారు. నిర్లక్ష్యం వహిస్తే ప్రాణానికి ముప్పు ఉంటుందన్నారు. పాము కాటుకు తేలు కాటుకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఇంజక్షన్లు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త లీలావతి, ఆశా వర్కర్ ప్రమీల తదితరులు , గ్రామస్తులు హాజరయ్యారు.

# ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులు

## కళాశాల టాపర్ గా సి. ముస్కాన్ - 970/1000

## ప్రథమ సంవత్సరం టాపర్ గా ఎన్. ఎస్.నందేశ్ - 464/470



















**హోళగుంద, ఏప్రిల్ 15, ప్రజా జ్యోతి న్యూస్ –**ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు బుధవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కే.ప్రవీణ వివరాలు వెల్లడిస్తూ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొత్తం 87 మంది విద్యార్థులకు గాను 74 మంది ఉత్తీర్ణత సాధించి, 85 శాతం ఉత్తీర్ణతను నమోదు చేశారని తెలిపారు.ద్వితీయ సంవత్సరం బైపిసి విద్యార్థిని సి.ముస్కాన్ – 970/1000 మార్కులతో కళాశాల టాపర్గా నిలిచారన్నారు.డి.షేక్.ఉనేజ– 964/1000 మార్కులతో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారని తెలిపారు.చాకలి శిరీష – 962/1000 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారన్నారు. అదేవిధంగా ప్రథమ సంవత్సరం విద్యార్థులు కూడా తమ ప్రతిభను చాటుకున్నారు. మొత్తం 197 మంది విద్యార్థులకు గాను 105 మంది పాసై 53.2% ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరం విద్యార్థి ఎన్ ఎస్ సందేశ్ – 464/470 మార్కులతో మొదటి స్థానంలో నిలిచారు ఎ.అబ్దుల్ కలాం – 452/470 మార్కులతో రెండో స్థానాన్ని పొందారు.ఎస్.ప్రవళిక – 449/470 మార్కులతో మూడో స్థానంలో నిలిచారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణ మాట్లాడుతూ, విద్యార్థుల కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందని, కళాశాల చరిత్రలో ఇదే అత్యుత్తమ ఫలితాలని కొనియాడారు. విజయం సాధించిన విద్యార్థులకు మరియు వారికి సహకరించిన అధ్యాపక బృందానికి ఆమె ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.కళాశాల చరిత్రలోనే అత్యధిక మార్కులతో విద్యార్థులు సరికొత్త రికార్డు సృష్టించారని కళాశాల ప్రిన్సిపల్ కె.ప్రవీణ, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

# ఇంటర్ ఫలితాలలో పాతపట్నం మోడల్ జూనియర్ కళాశాల ప్రభంజనం

**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. పాతపట్నం** స్థానిక పీఎం శ్రీ ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాల పాతపట్నం విద్యార్థులు ఈ రోజు విడుదల అయిన ఇంటర్ ఫలితాలు లో అత్యుత్తమ ప్రతిభ చాటారు అని, విద్యార్థులు కు ప్రిన్సిపల్ రత్నకుమారి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో బీ మౌనిక 984, బి. జోష్న 973 ఎస్. సంహిత 958 జి. చందన 955 ఎస్. యామిని 946 జి. హేమలత 944, టీ. తరన్య 941, బి మణి 918, ద్వితీయ సంవత్సరం బైపీసీలో బి జీవిత 976, టి రజిత 950, కే శ్వేత 927 వై డిల్లేశ్వరి 922, ఎం ప్రీతి 915. ద్వితీయ సంవత్సరం సీఈసీలో కలమట గీత 708 మార్కులతో అత్యుత్తమ ప్రతిభ చూపారు. ప్రథమ సంవత్సర ఫలితాలలో బైపీసీ విద్యార్థులు ఏ రాజేశ్వరి 448, ఎల్ ప్రసన్న లక్ష్మీ 441, కే కళ్యాణి 441, డి మోహిని 433, కే చరిష్మా 422 ఎన్ ధనలక్ష్మి 408, వి విజిత 400 అలాగే ఎంపీసీ విద్యార్థులు ఆర్ శ్రీవల్లి 462, కే .రోజా 455, ఏ చరణ్ 441, టీ అఖిల 421, వి నీరజ 413, వి చాందిని 411, కే శ్రీవిద్య 407, ఏ పావని 4040 సీఈసీ విద్యార్థిని ఆర్ పావని 411 మార్కులతో అత్యుత్తమ ప్రతిభ చూపారు ద్వితీయ సంవత్సరం బైపీసీలో 30 మంది విద్యార్థులు కు 29 మంది, ఎంపీసీ 44 మంది విద్యార్థులు కు29 సీఈసీ 13 మంది విద్యార్థులు కు 5 గురు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా ప్రథమ సంవత్సరంలో బైపీసీ 36 మంది విద్యార్థులకు 29 ఎంపీసీ 34 మంది విద్యార్థులకు 28 సీఈసీ 13 మంది విద్యార్థులకు 5 మంది ఉత్తీర్ణత సాధించారు అని ప్రిన్సిపల్ రత్నకుమారి తెలియజేశారు ఈ ఏడాది ఇంటర్ ఫలితాలలో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపి ఉత్తమ ఫలితాలు సాధించినందుకు ప్రిన్సిపాల్ రత్నకుమారి వైస్ ప్రిన్సిపల్ ప్రసాదరావు ఇతర ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ అడ్మిషన్స్ కొరకు ఆన్లైన్లో దరఖాస్తు ఈనెల 30 లోపు దరఖాస్తు చేయాలని, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మోడల్ స్కూల్లో అడ్మిషన్ పొందాలని పిలుపునిచ్చారు.







# ఆత్మవిశ్వాసమే భరత్ విజయ రహస్యం

**అంగవైకల్యం అడ్డు కాదు -- రాష్ట్ర స్థాయికి**

**నంద్యాల ఎప్రిల్ = 15 ప్రజాజ్యోతి** నంద్యాల జిల్లా అయ్యలూరులోని ఎస్ వి ఆర్ ఇంజినీరింగ్ కాలేజ్ కు చెందిన బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థి పీ. భరత్ కుమార్ డ్రాగన్ బోట్ క్రీడలో ప్రతిభ చూపుతూ రాష్ట్ర స్థాయి పోటీలో ఎంపిక య్యారు. ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభా కనబరిచిన పి.భరత్ కుమార్ కు ఏప్రిల్ 11, 12 తేదీలలో విజయవాడ నగరంలో జరిగిన డ్రాగన్ బోట్ అండర్ -18 రాష్ట్ర స్థాయి పోటీలో బ్రాంచ్ మెడల్ సాధించడం జరిగినది శారీరక అంగవైకల్యం ఉన్నప్పటికీ క్రీడల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం అభినందనీయమని కళాశాల యాజమాన్యం పేర్కొంది. ఈ సందర్భంగా కళాశాల ఎం.డి. దినేష్ రెడ్డి, ప్రిన్సిపాల్ వై. హరిప్రసాద్ రెడ్డి, హెచ్ ఎస్ శ్రీ నరసింహారావు, పీ.డి. విల్సన్ కుమార్ భరత్ కుమార్ ను అభినంది స్తూ, "అంగవైకల్యం అడ్డు కాదు సరైన ప్రో త్సాహం ఉంటే ప్రతిభ ఎక్కడికైనా చేరుతుంది" అని పేర్కొన్నారు.



## కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షునిగా గోవిందు గణేష్

**ప్రజా జ్యోతి న్యూస్, చెన్నూరు, ఏప్రిల్15.** కడప జిల్లా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షునిగా గోవిందు. గణేష్ నియమించారు. ఈ సందర్భంగా గోవిందు. గణేష్ మాట్లాడుతూ నా పదవికి సహకరించిన జిల్లా బిజెపి అధ్యక్షుడు జంగటి వెంకటసుబ్బారెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అన్నపురెడ్డి అశోక్ కుమార్ రెడ్డి జిల్లా కార్యదర్శి టి ఏ భరత్ కుమార్ రెడ్డి, వారికి ధన్యవాదాలు తెలిపారు. నాపై నమ్మకం ఉంచి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు నాపై ఉంచిన నమ్మకానికి నేను ఎప్పటికీ రుణపడి ఉంటానని అన్నారు, పార్టీ నాపై ఉంచిన నిర్వహిస్తున్నారని, రైతు సంక్షేమం కోసం పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని అన్నారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్




**నంద్యాల ఎప్రిల్ = 15 ప్రజాజ్యోతి** నంద్యాల జిల్లా మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పడకేసిన వైద్యం ఆసుపత్రిలో పనితీరుపై జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వైద్య కేంద్రాన్ని పరిశీలించి,సిబ్బంది పనితీరుపై ఆరా తీసిన కలెక్టర్ సమయానికి సిబ్బంది విధులకు హాజరు కాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్ విధులకు రాకుండానే ఎంపిహెచ్ఓ ద్వారా మూమెంట్ రిజిస్టర్లో సంతకాలు ఘటనకు సంబంధించి ఐదుగురు (5) సిబ్బందిపై చర్యలకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలి. పరిసరాల పరిశుభ్రతను ఖచ్చితంగా పాటించాలని సూచించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా

## బీసీల హక్కుల సాధన కోసమే ధర్మ యుద్ధం

**బిసివై పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులు అర్జున్**




**హోళగుంద, ఏప్రిల్ 15, ప్రజా జ్యోతి న్యూస్ –** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కౌరవ పరిపాలన సాగిస్తోందని బిసివై పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎల్లార్తి అర్జున్ విమర్శించారు. బీసీల హక్కుల సాధన కోసం ఇకపై ధర్మ యుద్ధాన్ని చేపడతామని ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల కోసం పుట్టిన పార్టీ అని చెప్పుకునే టీడీపి, గత 44 ఏళ్లుగా వారిని వంచిస్తూనే ఉందని, ఇప్పటి వరకు బీసీ రక్షణ చట్టం గానీ, చట్టసభల్లో 44% రిజర్వేషన్లు గానీ కల్పించలేదని మండిపడ్డారు.బీసీల ప్రధాన డిమాండ్ల కోసం ఏప్రిల్ 11 నుండి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ ఆరోగ్యం క్షీణించినా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు.పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాలు మరియు మహామునుల విన్నపం మేరకు రామచంద్ర యాదవ్ తన దీక్షను విరమించారని తెలిపారు.దీక్షకు మద్దతు తెలిపిన వివిధ పార్టీల నాయకులకు,కుల సంఘాలకు,ప్రజా సంఘాలకు కర్నూలు జిల్లా బిసివై పార్టీ తరపున జిల్లా అధ్యక్షుడు అర్జున్ ధన్యవాదాలు తెలియజేశారు.ప్రాణాలు ఉన్నంత వరకు బీసీల సంక్షేమం కోసం పోరాటం కొనసాగుతూనే ఉంటుంది.అని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## ఎన్ఎంఎంఎస్ టాలెంట్ టెస్టులో జిల్లా టాపర్గా నిలిచిన నారిశెట్టి విజయశ్రీ మహాలక్ష్మి నాయుడు







**నంద్యాల ఎప్రిల్ = 15 ప్రజాజ్యోతి** ఆళ్లగడ్డ నియోజకవర్గ సిరివెళ్ల మండల పరిధిలోని రాజనగరం గ్రామంలో గల జిల్లా పరిషత్ హై స్కూల్లో 8వ తరగతి చదువుతున్నటువంటి నారిసెట్టి విజయశ్రీ మహాలక్ష్మి నాయుడు అను విద్యార్థిని తన ప్రతిభా పాటవాలతో జిల్లా టాపర్గా నిలిచారు. జిల్లాస్థాయిలో ఎంతోమంది తమ ప్రతిభను చాటుకొని నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్ కు రాసిన టాలెంట్ టెస్టులో జిల్లా టాపర్గా నిలిచిన కారణంగా విజయ శ్రీ మహాలక్ష్మి యొక్క తల్లిదండ్రులు అయినటువంటి శివనాగనందిని నారి శెట్టి శివప్రసాద్ లను గ్రామ పెద్దలు ప్రముఖులు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు నుండి అభినందనలు వెల్లువెత్తాయి. గ్రామీణ స్థాయి పల్లెటూరిలో విద్యాబుద్ధులు నేర్చుకుంటూ జిల్లా స్థాయిలో నిర్వహించిన మెరిట్ స్కాలర్షిప్ టాలెంట్ టెస్ట్ లో అత్యుత్తమ ప్రతిభను కనపరిచి జిల్లా టాపర్గా ప్రథమ స్థానంలో నిలవడం పట్ల రాజనగరం గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు తిరుపతిరెడ్డి ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది. తల్లిదండ్రులైనటువంటి శివప్రసాద్ శివ నాగనందిని దంపతులను సైతం అభినందించారు. నారి శెట్టి విజయశ్రీ మహాలక్ష్మి నాయుడు యొక్క ప్రతిభ పాటవాలను తోటి విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని అత్యుత్తమ విజయాలు సాధిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న స్కాలర్షిప్లకు ఎంపిక అవుతూ పోటీ పరీక్షల్లో తిరుగులేని విజయాలను సాధించాలని పిలుపునిచ్చారు.

# సత్తా చాటిన బీరం శ్రీధర్ రెడ్డి జూనియర్ కాలేజ్



**లక్కిరెడ్డిపల్లి, ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి** ఇంటర్ బోర్డు ప్రకటించిన ఫలితాలలో బీరం శ్రీధర్ రెడ్డి జూనియర్ కాలేజ్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థల చైర్మన్ బీరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ కళాశాల ప్రారంభం నుండి ఐఐటి నీట్ ఫలితాలలో సత్తా చాటుతున్న బీరం విద్యార్థులు ఇంటర్ బోర్డు ప్రకటించిన ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయాలకు చిరునామాగా మార్చారు అని అన్నారు. ఎంపీసీలో 470 మార్కులకు గాను బండి ప్రణీత్ రెడ్డి - 467 షేక్ అబ్దుల్ మోహిత్ - 467 సి జగన్మోహన్ రెడ్డి - 466 బి ఓబుల్ రెడ్డి - 466 డి వెంకట హాసిని - 465దపి సాయి జస్వంత్ రెడ్డి - 465 ఎన్ నవీన్ కుమార్ రెడ్డి - 465 పి మహమ్మద్ సేఫ్ - 465 బైపీసీలో - 455 గాను ఎఫ్ షేక్ రైదా ఐమన్ - 451 కె లాస్య అమృతప్రియ - 450 దార హస్మిత - 450 రెండవ సంవత్సరం ఫలితాలలో 1000 మార్కులకు గాను టీ ప్రణతి రెడ్డి - 992 డి సృజన్ మాన్య - 989 సి లిఖితారెడ్డి - 989 జి వెంకట భావన - 988 జి భాగ్యశ్రీ - 987 జి తస్లీమ్ భాను - 986 ఎస్ ఉస్మాన్ -986 కే వెంకట మేఘన - 985 షేక్ అప్సర్ - 985 సి పూజిత రెడ్డి - 985 మొదటి సంవత్సరం ఎంపీసీలో 460 కి పైగా మార్కులు 51 మంది విద్యార్థులు, బైపీసీలో 440 పైగా మార్కులు 19 మంది విద్యార్థులు రెండవ సంవత్సరం ఫలితాలలో 980 పైగా 27 మంది విద్యార్థులు సాధించారు.కార్యక్రమంలో చైర్ పర్సన్ సరస్వతమ్మ మాట్లాడుతూ విద్యార్థిలందరూ ఇప్పుడు సాధించిన విజయాన్ని పునాదిగా చేసుకుని భవిష్యత్తులో మరింతగా రాణించాలని ఆశీర్వదించారు. డైరెక్టర్ బీరం స్వాతి మాట్లాడుతూ బోర్డు ఫలితాలలో మా విద్యార్థులు సాధించిన విజయాలు రాబోయే ఐఐటి నీట్ ఫలితాలకు నాంది అని అన్నారు .ఫలితాల సాధనకు కృషిచేసిన అధ్యాపకులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్స్ భాస్కర్ రెడ్డి, హేమచంద్ర, బషీర్, శ్రీనివాసులు రెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## శక్తి యాప్ మహిళలకు,పిల్లలకు రక్షణ కవచం



**– సర్కిల్ ఇంచార్జి తమ్మినేని అమ్మాజీ**

**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:** శక్తి యాప్ మహిళలకు,పిల్లలకు రక్షణ కవచం వంటిదని శక్తి టీం 2, ఆమదాలవలస సర్కిల్ ఇంచార్జ్ తమ్మినేని అమ్మాజీ అన్నారు. ఆమదాలవలస మండలం కొర్లకోట గవర్నమెంట్ హై స్కూల్ నందు సుమారు 100 మంది విద్యార్థులు కు శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవడం మహిళలకు పిల్లలకు ఏవిధంగా ఈ యాప్ ఉపయోగ పడుతుంది అనే విషయాన్ని తెలియజేస్తూ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రోగ్రాం ముఖ్యంగా బాల బాలికలు వారి యొక్క స్వీయ రక్షణ నిమిత్తము, ఏదైనా ఇబ్బందికర పరిస్థితులు ఎదురైనప్పుడు వారికి సహాయంగా పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్స్ గూర్చి, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 ల గురించి , రోడ్డు భద్రతా నియమాల గురించి వివరించారు. నేషనల్ హైవే రూరల్ రోడ్లపై ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్లు ధరించాలని, విధిగా లైసెన్స్ తీసుకోవాలని తెలిపారు. మైనర్లు డ్రైవింగ్ చేయడం నేరం అని, మద్యం సేవించి వాహనం నడపటం ప్రమాదకరం అని పేర్కొన్నారు. నేషనల్ హైవే హెల్ప్ లైన్ నెంబర్ 1073, పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్స్,100, 112, 1091,, నెంబర్లు యొక్క వినియోగం గూర్చి, మహిళలు వేధింపులు గృహహింస రక్షణ కొరకు181, సైబర్ మోసానికి గురైనట్లయితే 1930 నెంబర్ వాడకం, మాదకద్రవ్యాలు సరఫరా వినియోగం నిర్మూలన కోసం 1972 (యాంటీ డ్రగ్స్), 1098 బాల్య వివాహాలు ,బాల కార్మికుల నిర్మూలన కొరకు, పోక్సో చట్టం గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం నందు శక్తి టీమ్ 2 ఇంచార్జి ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ తమ్మినేని అమ్మాజీ , కొర్లకోట జెడ్పీచ్ స్కూల్ హెచ్ ఎమ్ , సిబ్బంది పాల్గొన్నారు.

## పోలవరం జిల్లాలో జర్నలిస్టుల అక్రిడిటేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి

**-- ఏపీయూడబ్ల్యూజే కలెక్టర్ కు వినతి**



**చింతూరు ఏప్రిల్ 15. ప్రజాజ్యోతి** పోలవరం ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు మాసినేని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు కలిసి, చింతూరు ఐటిడిఎలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.జిల్లాలో జర్నలిస్టుల అక్రిడిటేషన్ ప్రక్రియ ఆలస్యంగా జరుగుతుండటంతో తమ విధుల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, అక్రిడిటేషన్ కమిటీ సమావేశం నిర్వహించాలని కోరారు.అదేవిధంగా, వెటరన్ జర్నలిస్టులకు ఉమ్మడి జిల్లా పరిధిలో ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం రాజధాని హెడ్‌క్వార్టర్‌కు మాత్రమే పరిమితమైన ఈ సౌకర్యం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.ఈ అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గారిని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఎం.డి సౌకత్ అలీ , కమిటీ సభ్యులు ఈశ్వరాచారీ, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా సహాయ కార్యదర్శి కె .జీవన్ సభ్యులు భాస్కరా చారి, చింతూరు వార్త రిపోర్టర్ జానీ,బెజవాడ నరేష్,రియాజ్,సుధాకర్, పాల్గొన్నారు.

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా కోర్స్ కంప్లీషన్ సర్టిఫికెట్ల ప్రధానం






**2022--2026 బ్యాచ్ విద్యార్థులకు సర్టిఫికెట్ల అందజేత**

**ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురికి గోల్డ్ మెడల్స్**




**రాయచోటి, ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి** రాయచోటిలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం 2022--2026 బ్యాచ్ విద్యార్థి విద్యార్థినులకు కోర్స్ కంప్లీషన్ సర్టిఫికెట్ల ప్రధానం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకుల సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ కే.పి.వి. సుబ్బయ్య మాట్లాడుతూ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను అభినందిస్తూ నాలుగేళ్ల పాటు కష్టపడి విద్యను పూర్తి చేసి జీవితంలో కొత్త దశలోకి అడుగుపెడుతున్నారని అభినందించారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం నుండి 130 మంది, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం నుండి 31 మంది, మేనేజ్మెంట్ విభాగం నుండి 121 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని కోర్స్ కంప్లీషన్ సర్టిఫికెట్లు అందుకున్నారని తెలిపారు.అలాగే కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం నుండి సయ్యద్ సనా సాజియా, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం నుండి షేక్ హుమేరా, మేనేజ్మెంట్ విభాగం నుండి బి. అమృత అకాడమిక్ అంశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్స్ అందుకున్నారని వివరించారు.కళాశాల పూర్వ విద్యార్థులు ప్రభుత్వ మరియు ప్రైవేటు సంస్థలలో ఉన్నత స్థానాలలో సేవలందిస్తూ కళాశాలకు మంచి పేరు తీసుకువచ్చారని పేర్కొన్నారు. ప్రస్తుత విద్యార్థులు కూడా విలువలతో కూడిన విద్యను అభ్యసించి సమాజానికి ఉపయోగపడే ఇంజనీర్లుగా ఎదగాలని సూచించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ మాట్లాడుతూ విద్యార్థులకు కళాశాలలో అందిస్తున్న నాణ్యమైన విద్యతో పాటు ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాల గురించి వివరించారు. సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమాన్ని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి. వెంకటరమణ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ కే. చంద్రశేఖర్, అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఈ. రాధాకృష్ణ సమన్వయం చేశారు.ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి పి. సుబాహన్, మేనేజ్మెంట్ విభాగాధిపతి డాక్టర్ కె. ఇంతియాజ్, ఏఐఎంఎల్ విభాగాధిపతి డాక్టర్ ఏ. నరేష్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి వి. ప్రతాప్ రావు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి పి. శ్రావణ్ కుమార్, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి యంసౌజన్య, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఏ. కరుణాకర్, బేసిక్ సైన్స్ అండ్ హిమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ ఎన్. నాగేంద్ర అధ్యాపకులు విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆశించినఫలితాలు వచ్చాయి!..

**అధ్యాపకుల సహాయ సహాకారంఅద్భుతం!..**

**కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.కె నాగులు మీరా!..**




**వి.ఆర్.పురం,ఏప్రిల్15(ప్రజాజ్యోతి ప్రతినిధి)**ఆశించిన ఫలితాలు వచ్చాయి.అంతకంటే సంతోషం ఏంముందని, జూనియర్ కాలేజీలో ఉత్తీర్ణతశాతం 82% గా నమోదైందని జూని యర్ కాలేజీ ప్రిన్సిపాల్ ఎస్.కె నాగులుమీరా, వివరించారు.బుధవారం,ఆయన మాట్లాడుతూ నేడువిడుదలచేసిన ఫలితాల్లో వరరామచంద్రాపురం, జూనియర్ కాలేజీ స్టూడెంట్స్ అద్భుతమైన పెర్ఫార్మన్స్ తో చక్కని ఫలితాలు సాధించారని సంతోషం వ్యక్తం చేశారు. పోలవరం జిల్లా, వరరామచంద్రాపురం, మండల కేంద్రంలోని,ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో మొదటి సంవత్సరం బై.పి.సి,! హెచ్.ఈ.సి,సి.ఈ.సి,మొత్తం 44 మంది విద్యార్థులకుగాను 36 మందివిద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 82% పాస్ పర్సంటేజ్ వచ్చిందని వివరించారు.ద్వితీయ సంవత్సరం బై.పి.సి, హెచ్.ఈ.సి, సీ.ఈ.సీ, మొత్తం 50 మంది విద్యార్థులకు గాను41మంది విద్యార్థులు ఉత్తీర్ణత కాగా 82% పాస్ పర్సంటేజ్ రావడం జరిగిందని పేర్కొన్నారు. ద్వితీయసంవత్సరం ప్రథమ స్థానంలో బొర్రా సాహితీ సౌజన్య, బై.పి.సి 777, హెచ్.ఈ.సి,విద్యార్థిని వంజం అమృత, 639 సీ.ఈ.సీ,లో కోట్ల దుర్గా వైష్ణవి,578 ప్రథమ స్థానంలో నిలిచారు.మొదటి సంవత్సరం ప్రథమస్థానంలో బై.పీ.సీ, విద్యార్థిని ఎనకనగిరి స్వాతి, 455 మార్కులకు 378, హెచ్.ఈ.సి జి నిఖిత 406/500, సి.ఈ.సి ముత్యాల దివ్యభారతి, 306/500 మార్పులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారని చెప్పారు.కాలేజీ ఉత్తీర్ణత శాతం 82 వచ్చినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎస్.కెనాగులు మీరా తెలియజేశారు.ఎన్నోఏళ్లుగా ఆశించిన ఫలితాలులేక ఇబ్బంది పడుతున్న తరుణంలో, వర రామచంద్రాపురం జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు మంచి ఉత్తీర్ణత శాతం సాధించినందుకు, అధ్యాపకు లందరికీ ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

## ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి!..

**ఏప్రిల్,మే,రెండునెలలు జరభద్రం!..**



**వి.ఆర్.పురం,ఏప్రిల్15(ప్రజాజ్యోతి ప్రతినిధి)**ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి.వేసవితాపం అల్లాడిస్తుంది. జరభద్రం మధ్యాహ్నం సమయంలో వీలైనంతవరకు ఇంటిలోనేజాగ్రత్తగా ఉండండి. పెదవులు తడిఆరకుండా నీళ్లుత్రాగండి.ఓ.ఆర్.ఎస్,పాకెట్ ఇంట్లో ఉంచుకోండి. కొబ్బరినీళ్లు, నిమ్మరసం, పుచ్చకాయ,కర్బుజ, మజ్జిక, త్రాగేందుకు మక్కువ చూపండి. టూవీలర్ పై ప్రయాణిస్తే"వాటర్బాటిల్"వెంట తీసుకెళ్లండి. ఎండలు ముదురుతున్నాయి. దాహంతో ప్రయాణం చేయకండి.ఏప్రిల్,మే,జరభద్రం.

## విద్యార్థుల తల్లి తండ్రులకు హెచ్చరిక.

## దొర్నిపాడు ఎస్సై శ్రీకాంత్

**దొర్నిపాడు ప్రజాజ్యోతి న్యూస్ మార్చి 15 ( టి. అఖిల్ రిపోర్టర్ )** దొర్నిపాడు మండలంలోని ఆయా గ్రామాల విద్యార్థుల తల్లితండ్రులు పిల్లల పట్ల జాగ్రత్త ఉండాలని ఎస్సై సూచించారు. ఒంటిపూట బడుల నిమిత్తం. పిల్లలు ఎండలకు తిరగడం. ఈతకు వెళ్లడం ఇలా ఎక్కడపడితే అక్కడికి వెళ్లి ప్రాణాలకు ముప్పు తెచ్చుకుంటున్నారు కాబట్టి పిల్లల పట్ల తల్లి తండ్రులు జాగ్రత్తగా శ్రద్ధ చూపి వారికి ఎండలకు ఎక్కడ తిరగకుండా కాపాడుకోవాలని సూచించారు

## "పేదల నివాస స్థల హామీని విస్మరించినః ప్రభుత్వం"

**సిపిఐ జిల్లా కార్యదర్శి పి మహేష్**



**రాయచోటి ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి** రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని మాసాపేట గ్రామం సర్వేనెంబర్ 1183 లో దాదాపు 24 ఎకరాల గయాలు భూమిలో బుధవారం అర్హులైన నిరుపేదలకు సిపిఐ ఆధ్వర్యంలో నివాస స్థల గుడిసెలు వందలాదిమంది వేసుకున్నారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి మహేష్ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన నివాస స్థల హామీని పూర్తిగా విస్మరించిందని తీవ్రంగా విమర్శించారు.సంవత్సరాల తరబడి అర్హులైన పేదలు ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నా ప్రభుత్వం మాత్రం పేద ప్రజలను పట్టించుకోవడంలేదని, చివరకు నిరాశతో పేదలు గుడిసెలు వేసుకుని తమ హక్కులను సాధించేందుకు ముందుకు రావాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. పేదలకు తక్షణమే నివాస స్థలాలు కేటాయించాలని, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.పేదల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పేదల హక్కుల సాధన వరకు ఈ ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మర్రి సుమిత్ర, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు బత్తల వెంకటరమణ, సిపిఐ పట్టణ కార్యదర్శి జగన్ బాబు సిపిఐ నియోజవర్గ కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, ఓబులేసు, సురేంద్ర, బాబు, గంగయ్య పాటు గుడిసెలు వేసుకున్న పేద కుటుంబాలు సభ్యులు ఎత్తున పాల్గొన్నారు.

## టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేష్ బాబు కు కసినేని మహేంద్ర నాయుడు శుభాకాంక్షలు



**రాయచోటి ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి** తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన మంత్రి నారా లోకేష్ కు టిడిపి మండల కో కన్వీనర్ కసినేని మహేంద్ర నాయుడు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లోకేష్ నాయకత్వంలో పార్టీ యువ ఉత్సాహంతో మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మండల, క్లస్టర్ స్థాయి నేతలను నేరుగా పొలిట్ బ్యూరోలోకి తీసుకున్న చరిత్ర ఒక్క తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని కొనియాడారు. నూతన కమిటీల్లో భారీ సంఖ్యలో బడుగు, బలహీన వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు లోకేష్ల సామాజిక చిత్తశుద్ధికి నిదర్శనమని కసినేని మహేంద్ర నాయుడు స్పష్టం చేశారు.

## మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలసిన జిల్లా ఎస్సి. ఎస్టీ విజిలెన్స్ అండ్ మాణిటింగ్ కమిటి సభ్యులు బోదనం బాలనాగన్న



**బనగానపల్లె ఎప్రిల్ = 15 ప్రజాజ్యోతి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మౌలిక సదుపాయాలు పెట్టుబడులు మరియు రోడ్లు భవనాల శాఖ మాత్యులు గౌరవనీయులు పెద్దలు శ్రీ బీసీ జనార్ధన్ రెడ్డి గారిని మరియు ఆయన సతీమణి శ్రీమతి ఇందిరా రెడ్డి గారిని అదేవిధంగా, బీసీ జనార్ధన్ రెడ్డి, బీసీ రాజా రెడ్డి గారిని, అదేవిధంగా బీసీ రామనాథరెడ్డి గారిని, మర్యాదపూర్వకంగా వాళ్ళ ఇంటి దగ్గరికి వెళ్లి తన కుమారుని వివాహానికి తప్పకుండా రావాలని పెళ్లి పత్రికను వారికి ఇచ్చి , మర్యాదపూర్వకంగా ఆహ్వానించిన. నంద్యాల జిల్లా ఎస్సీ ఎస్టీ, విజిలెన్స్, అండ్, మాణిటింగ్ కమిటీ సభ్యులు కోయిలకుంట్ల మండలం భీమునిపాడు గ్రామం నివాసి అయిన భోధనం. బాలనాగన్న

## టీడీపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా లోకేష్ నియామకం

**పార్టీ చరిత్రలో సువర్ణ అధ్యాయం**

**అభినందనలు తెలిపిన సీనియర్ నాయకులు ముమ్వా శ్రీనివాస్**



**ఎటపాక, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):** తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా (నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్) యువనేత నారా లోకేష్ నియామకం కావడం పార్టీ ప్రస్థానంలోనే ఒక సువర్ణ అధ్యాయమని పోలవరం జిల్లా ఎటపాక మండలానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకుడు ముమ్వా శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, లోకేష్ నియామకం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని పేర్కొన్నారు. తన కార్యదక్షత, అంకితభావం, వ్యూహచతురతతో తెలుగుదేశం పార్టీని రాబోయే రోజుల్లో అజేయ శక్తిగా తీర్చిదిద్దుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడంలో లోకేష్కు సాటిలేరని, యువతకు ఆదర్శంగా నిలుస్తూ పార్టీని విజయపథంలో నడిపిస్తారని అన్నారు. ఆయన నాయకత్వం పార్టీలో నూతన ఉత్తేజాన్ని, ఆధునిక ఆలోచనా దృక్పథాన్ని తీసుకువస్తుందని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లోనూ, భవిష్యత్ రాజకీయాల్లోనూ లోకేష్ వ్యూహాలు పార్టీకి రక్షణ కవచంలా నిలుస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు అనుభవం, లోకేష్ వేగం కలిసి పార్టీని మరిన్ని విజయ శిఖరాలకు తీసుకెళ్తాయని ధీమా వ్యక్తం చేశారు. లోకేష్ పట్ల తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన సారథ్యంలో తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవాన్ని తిరిగి సాధించి ప్రజా పక్షపాతిగా నిలుస్తుందని ముమ్వా శ్రీనివాస్ స్పష్టం చేశారు.

## అక్రమ మద్యం సరఫరా చట్టరీత్యా నేరం

**- పొందూరులో 11 మందిపై బైండోవర్ కేసులు**

**- ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సి. ఐ వై రాజు**



**పొందూరు, ప్రజాజ్యోతి న్యూస్ :** అక్రమ మద్యం సరఫరా చేయడం ,నిల్వ చేయడం ,విక్రయించడం చట్టరీత్యా నేరమని ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సి. ఐ వై రాజు అన్నారు. పొందూరు మండలంలోని పలు గ్రామాల్లో అక్రమ మద్యం అమ్మకాలు నిర్వహిస్తున్న 11 మంది పై బుధవారం బైండోవర్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నిందితులను పొందూరు ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి బైండోవర్ చేసినట్లు తెలిపారు. అనుమతి లేని బెల్టు షాపులు ,నిబంధనలకు విరుద్ధంగా మద్యాన్ని విక్రయించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అధిక ధరలకు మద్యాన్ని విక్రయించరాదని ,నిర్దేశించిన ధరల మేరకు అమ్మకాలు చేయాలని ఆదేశించారు.


# డ్రోన్ల నిఘాలో సరిహద్దు గ్రామాలు

**అసాంఘిక కార్యకలాపాలపై పోలీసుల ఉక్కుపాదం**

**పేకాట, కోడిపందాలపై ప్రత్యేక దృష్టి**

**గంజాయి రవాణా చేస్తే కఠిన చర్యలు**

**ఎటపాక పోలీసుల విస్తృత తనిఖీలు**



**ఎటపాక, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):** సరిహద్దు ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా పోలీసులు నిఘాను ముమ్మరం చేశారు. పోలవరం జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు, చింతూరు సబ్ డివిజన్ అదనపు ఎస్పీ బి. హేమంత్ కుమార్ పర్యవేక్షణలో బుధవారం ఎటపాక మండలంలోని పలు గ్రామాల్లో పోలీసులు జల్లెడ పట్టారు. ఎటపాక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. కన్నపరాజు, ఎస్సై జి. అప్పలరాజు నేతృత్వంలో ఈ తనిఖీలు నిర్వహించారు.

**గాలిలో డ్రోన్.. నేరగాళ్లకు చెక్!**

మండల పరిధిలోని కన్నాయిగూడెం, తునికిచెరువు, గుండాల, పురుషోత్తపట్నం, చోడవరం, నెల్లిపాక గ్రామాల్లో పోలీసులు ప్రత్యేక బలగాలతో తనిఖీలు చేపట్టారు. గ్రామాల శివారు ప్రాంతాలు, దట్టమైన పొలాలు, జనసంచారం తక్కువగా ఉండే ప్రదేశాల్లో అక్రమార్కులు స్థావరాలు ఏర్పాటు చేసుకోకుండా ఉండేందుకు అత్యాధునిక డ్రోన్ కెమెరాలను రంగంలోకి దించారు. డ్రోన్ల సహాయంతో అణువణువూ గాలిస్తూ అనుమానిత ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

**అక్రమాలకు తావు లేదు..**

ఈ తనిఖీల్లో ప్రధానంగా పేకాట స్థావరాలు, కోడిపందాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై పోలీసులు దృష్టి సారించారు. ముఖ్యంగా రాష్ట్ర సరిహద్దు గ్రామాల గుండా గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణా జరగకుండా ఉండేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. "శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తి లేదు. నిరంతరం డ్రోన్ల నిఘా కొనసాగుతుంది. మండలంలో ఎక్కడైనా అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి."అని పోలీస్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. పోలీసుల ఆకస్మిక తనిఖీలు, డ్రోన్ల నిఘాతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిలో వణుకు మొదలైంది.

## తెలుగుదేశం పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు చేపట్టిన మన ప్రియతమ యువ నాయకులు


**భావితరాలకు ఆశాజ్యోతి రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ బాబు గారికిహృదయపూర్వక అభినందనలు**

**గాజుల ఖాదర భాష తెలుగుదేశం పార్టీ నాయకులు**



**రాయచోటి ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి** ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టిని పరిపాలన దక్షతను పునికి పుచ్చుకున్న మన ప్రియతమ నాయకులు లోకేష్ తండ్రి కి తగ్గ తనయుడిగా నిరూపించుకున్నారని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పార్టీ పట్ల లోకేష్ బాబు గారికి ఉన్న అంకిత భావం నిరంతర ప్రజాసేవ ప్రతి కార్యకర్తకు గొప్ప స్ఫూర్తినిస్తాయని అటు విద్యాశాఖలో కూడా విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి ఇటు ఐటి రంగంలో పెట్టుబడులు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ రాష్ట్రాన్ని పగటిపథంలో నడిపించిన లోకేష్ బాబు గారి నాయకత్వం అభినందనీయమని తెలిపారు.గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేస్తూ నేడు జాతీయస్థాయిలో కీలక బాధ్యతలు చేపట్టిన మా ప్రియతమ నాయకులు శ్రీ నారా లోకేష్ బాబు గారి నేతృత్వంలో తెలుగుదేశం పార్టీ మరిన్ని విజయాలు సాధిస్తుందని రాష్ట్ర భవిష్యత్తుకు నూతన దిశ లభిస్తుందని గాజుల ఖాదర్బాషా తెలిపారు మరొకపక్క విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో బాగుగా చూసుకుంటున్నారని గతంలో కంటే కూడా ఇప్పుడు నారా లోకేష్ బాబు గారి నేతృత్వంలో మంచి నడవడికలతో పిల్లలు ఉన్నారని నారా లోకేష్ బాబు గారికి పిల్లల తల్లిదండ్రులు నిరుద్యోగులు కూడా మాకు ఉద్యోగాలు వస్తాయని ధైర్యంతో ఉన్నామని దానికి కారణం నారా లోకేష్ బాబు గారు ఇచ్చిన వాగ్దానాలు తీరుస్తుండడం పట్ల ఆయనపై నమ్మకంతో ఉన్నారని ప్రతి ఒక్కరి నోటి నుండి వస్తున్న మాట అన్నారు దేవుని దీవెనలతో ఆయన చల్లగా ఉండాలని మరెన్నో ఉన్నత శిఖరాల్లో చేరుకోవాలని అల్లాను ప్రార్థిస్తున్నట్లు గాజుల ఖాదర భాష తెలిపారు

## నష్టపోయిన గొర్ల కాపరిని ప్రభుత్వం ఆదుకోవాలి



**అన్నమయ్య జిల్లా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి**

**గాలివీడు ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం నూలువీడు గ్రామం ఆవుల్ రెడ్డి గారి పల్లెలో నివాసముంటున్న ఆదినారాయణ అనే వ్యక్తి గొర్రెలు కాసుకుంటూ జీవన సాగిస్తున్నాడు ఇతనికి భార్య మరియు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు ఇతను 120 పైగా గొర్రెలను కాసుకుంటూ జీవన సాగిస్తూ ఉండగా ఆదివారం మరియు సోమవారం జరిగినటువంటి దుర్ఘటనలో 70 గోర్లు చనిపోవడం జరిగింది తెలిసి ఈరోజు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తరపున అన్నమయ్య జిల్లా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి వెళ్లి ఆ గొర్రె కాపరి కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పడం జరిగింది ఆయన ఆ గొర్రె కాపరి అయినటువంటి ఆదినారాయణ గారి సతీమణి అడిగి తెలుసుకోవడం ఏమనగా వారు వేరొక రైతు దగ్గర నుండి వేరుశనగ ఆకు తీసుకోవడం జరిగింది తీసుకున్నటు వంటి ఆకును మా ఇంటి దగ్గరనే వామి వేసుకోవడం జరిగింది అయితే శనివారం ఆదివారం ఆ ఆకును గొర్రెలకు వేయడం జరిగింది ఆ ఆకు తిన్న 24 గంటల తర్వాత 40 గొర్రెలు చనిపోవడం జరిగింది మేము వెటర్నరీ డాక్టర్ను సంప్రదించి వారు వచ్చి గొర్రెలకు ట్రీట్మెంట్ చేసిన తర్వాత కూడా ఎటువంటి ఉపయోగం లేకుండా మొత్తం 70 గొర్రెలు చనిపోవడం జరిగింది ఈ గొర్రెలు చనిపోవడానికి గల కారణాలు ఏమై ఉంటాయో అది ఆకు తినడం వలన లేక ఆ ఆకులో విషపూరితమైన రసాయన ఎరువులు కలసడం వలన ఏ విధంగా జరిగిందా అనే దానిపై వెటర్నరీ జిల్లా అధికారులు తేల్చాల్సిన బాధ్యత వారిపైన ఉంది దీనిపైన రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి మరియు జిల్లా కలెక్టర్ స్పందించి ఆ వికలాంగుడు అయిన ఆదినారాయణ కుటుంబాన్ని ఆదుకొని వారికి నష్టపరిహారం చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి తెలియజేయడం జరిగింది చుట్టుపక్కల ఉన్నటువంటి రైతులందరినీ సంప్రదించడం జరిగింది మాకు ఇంకొక విషయం కూడా బాధ అనిపించింది ఆగొర్రె కాపరి అయినటువంటి ఆదినారాయణ ఆరోగ్య పరిస్థితి కూడా బాగోలేదు మరియు అతనికి ఇద్దరు కుమార్తెలు దయచేసి ప్రభుత్వం వీరిక అండగా నిలవాలని కోరుకుంటున్నాను

## మాతా శిశు సంరక్షణకు పౌష్టికాహారం అవసరం..

**అవగాహన కల్పిస్తున్న సూపర్వైజర్ సుశీల..**



**చాగలమర్రి , ఏప్రిల్ 15( ప్రజాజ్యోతీ న్యూస్) ;** మాతా శిశు సంరక్షణకు పౌష్టికాహారం అవసరమని ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల తెలిపారు. చాగలమర్రిలోని అంగన్వాడి కేంద్రాలలో బుధవారం పోషణ పక్వాడ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతి సిద్ధమైన ఆకుకూరలు, కాయగూరలు, ఇంటి వంటలతో మాతా శిశు ఆరోగ్యాలు సంతుష్టిగా ఉంటాయన్నారు. స్పైసీ ఫుడ్ ద్వారా పిల్లలకు అనారోగ్యం కలుగుతుందని ఇంత చేసిన వంట తదితర పౌష్టికాహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంరక్షణ కార్యదర్శి ప్రసన్న, ఆరోగ్య కార్యకర్త ఆదిలక్ష్మి, అంగన్వాడి టీచర్లు, ఆయాలు ఉన్నారు.

## తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యునిగా రాష్ట్ర మంత్రి వర్యులు బీసీ జనార్ధన్ రెడ్డి





**బనగానపల్లె ఎప్రిల్ = 15 ప్రజాజ్యోతి ప్రతినిది** తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మౌలిక సదుపాయాలు పెట్టుబడులు మరియు రోడ్లు భవనాల శాఖ మాత్యులు శ్రీ బీసీ జనార్ధన్ రెడ్డి గారిని ఎన్నుకోవడం పట్ల, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి మరియు నంద్యాల జిల్లా విజిలెన్స్ అండ్ మాణిటింగ్ కమిటీ సభ్యులు కోలుకుంట్ల మండలం భీమునిపాడు గ్రామ నివాసి, భోధనం. బాల నాగన్న హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన కోవెలకుంటలో విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి బీసీ జనార్ధన్ రెడ్డి చేసిన కృషి మరియు ఆయన నిబద్ధత, ఆయన సమయాపాలన, పార్టీ అభివృద్ధి కోసం బీసీ జనార్ధన్ రెడ్డి పడిన కష్టాలు, పార్టీ కోసం అహర్నిశలు పాటుపడుతూ పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం తన ప్రాణాల సైతం లెక్కచేయకుండా కృషి చేసిన ధైర్యశాలి అని బోధనం. బాల నాగన్న కొనియాడారు. ఈ సందర్భంగా పొలిటి బ్యూరో సభ్యుడిగా ఎన్నిక చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు

# మద్దిరేవులలో పోషణ్ పక్వాడా కార్యక్రమం







**లక్కిరెడ్డిపల్లి ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి** ఏప్రిల్ 9వ తేదీ నుండి ఏప్రిల్ 23వ తేదీ వరకు జరిగే పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా 15వ తేదీన' పోషీత్ భారత్' జంక్ ఫుడ్ రహిత సమాజం అనే కార్యక్రమాన్ని మద్దిరేవుల పంచాయతీ నందు వంకగడ్డ పల్లి అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించడమైనది ఈ కార్యక్రమానికి హాజరైన గర్భిణీలు బాలింతలు పిల్లల తల్లిదండ్రులను ఉద్దేశించి అంగన్వాడీ సూపర్వైజర్ రూపాలక్ష్మి మాట్లాడుతూ జంక్ ఫుడ్ అనేటివి ముందుగానే తయారు చేసి ప్యాక్ చేసిన ఆహార పదార్థాలని అవి తినడం వలన గర్భిణీ స్త్రీలైతే కడుపులో పెరుగుతున్నటువంటి పిండం పైన ప్రభావం చూపుతుందని అలాగే చిన్నపిల్లలు తింటే ఎదుగుదల లోపించి ఆ జీర్ణ సమస్యలు వచ్చి కడుపు నొప్పితో బాధపడతారని తెలియజేశారు ఇలాంటి సమస్యలు రాకుండా ఉండాలంటే మన చుట్టూ లభించేటటువంటి తాజా కూరగాయలు ఆకుకూరలతో, పళ్ళు చిరుధాన్యాలు ఉడికించిన గుగ్గుల్లు ఇంటిలో చేసినటువంటి ఆహార పదార్థాలను తీసుకోవడం, వలన ఎటువంటి అనర్థాలు ఉండవని ఆరోగ్యం గా ఉంటారని తెలిపారు మనం ఆచరించడమే కాకుండా పక్క వారికి కూడా తెలియజేయడం వలన సమాజమంతా కూడా ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు రుక్మిణి, పవనకుమారి, ప్రసన్న,లక్ష్మీదేవి,సుభాషిని నాగవేణి, సుగుణ, ఏఎన్ఎం విజయ,ఆశా వర్కర్ కళావతి గర్భిణీలు, బాలింతలు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## జల ధార కార్యక్రమంపై సీఎస్ వివరణ... బాపట్ల కలెక్టర్ సమగ్ర ప్రణాళిక వివరణ



**బాపట్ల ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలో జల ధార జల హారతి కార్యక్రమాన్ని సమర్థంగా అమలు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ తెలిపారు. అమరావతి నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఆయన, జిల్లాలో చేపడుతున్న చర్యలను వివరించారు.వేసవిని దృష్టిలో ఉంచుకుని చెరువులు, నీటి నిల్వ ట్యాంకులను పూర్తిస్థాయిలో నింపేలా కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాల వారీగా చెరువులను గుర్తించి, మరమ్మతులు, పూడికతీత పనులు, సరిహద్దుల గుర్తింపు వంటి అంశాలను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. సాగర్ నీటిని సమర్థంగా వినియోగించి చెరువులను నింపేందుకు సూక్ష్మ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు.చెరువుల ఆక్రమణలు తొలగించడం, నీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరచడం వంటి అంశాలపై నీటి సంఘాలు, గ్రామస్తులతో సమన్వయం కొనసాగుతోందని కలెక్టర్ వివరించారు. చెరువుల్లో నీటి నిల్వలు పెరగడం ద్వారా భూగర్భ జల మట్టం పెరుగుతుందని, ఒక చెరువు నుంచి మరొక చెరువుకు నీరు చేరే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.రీ సర్వే ప్రక్రియలో సమస్యలను పరిష్కరించి 2027 మార్చి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అలాగే 22ఏ నిషేధిత భూముల జాబితాలో ఉన్న అర్హుల భూములను తొలగించి యాజమాన్య హక్కులు కల్పించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. జిల్లాలో నమోదైన 336 అర్జీలను పరిశీలించి పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఇంచార్జి జిల్లా సంయుక్త కలెక్టర్ జి. గంగాధర్ గౌడ్, ల్యాండ్ రికార్డ్స్ ఏడి శేషగిరిరావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంజీఆర్.







**ప్రజా జ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. పాతపట్నం** పేదవాడి ఆకలి తీర్చడమే తెలుగుదేశం పార్టీ ముఖ్య ఉద్దేశం - ఎమ్మెల్యే శాసనసభ్యులు వారి కార్యాలయం నుండి అన్నా క్యాంటీన్ వరకు భారీ బైక్ ర్యాలీ .అన్నగారి స్ఫూర్తితో పేదల కోసం ప్రారంభించిన అన్నా క్యాంటీన్ ఈరోజు ప్రారంభించడం నాకు ఎంతో ఆనందంగా ఉంది - ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలోని బస్టాండ్ సమీపంలోని మేజర్ పంచాయతీ కార్యాలయం వద్ద నూతనంగా నిర్మించిన అన్నా క్యాంటీన్‌ను స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,రాష్ట్రంలో ఏ ఒక్క పేదవాడు ఆకలితో ఉండకూడదనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. మొదటి విడతలో 200కు పైగా అన్నా క్యాంటీన్లు ప్రారంభించగా, రెండో విడతగా 62 క్యాంటీన్లను ప్రారంభించడం సంతోషకరమన్నారు.పాతపట్నం నియోజకవర్గంలో అన్నా క్యాంటీన్ ప్రారంభించడం ద్వారా పేదలకు ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు. అంతేకాక, గత వైసీపీ ప్రభుత్వంలో అన్నా క్యాంటీన్లను మూసివేయడం దురదృష్టకరమని విమర్శించారు.పేదల కోసం ఏర్పాటు చేసిన క్యాంటీన్లపై దాడులు చేయడం వారి నిర్లక్ష్య పాలనకు నిదర్శనమన్నారు.ఎలాంటి అడ్డంకులు వచ్చినా తెలుగుదేశం పార్టీ పేదలకు అన్నదానం చేయడంలో వెనక్కి తగ్గదని స్పష్టం చేశారు.చివరగా,అన్నా క్యాంటీన్ ద్వారా రోజూ వందలాది పేదలకు నాణ్యమైన ఆహారం అందుతుందని తెలిపారు.ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మీడియా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజిఆర్.



**ప్రజా జ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. పాతపట్నం** అన్న క్యాంటీన్ పథకం ద్వారా పేదల ఆకలి తీర్చడం ప్రభుత్వ లక్ష్యం -- ఎమ్మెల్యే మామిడి గోవిందరావు 269 అన్న క్యాంటీన్లలో 207 తిరిగి ప్రారంభం -- విటిలో 2.10 లక్షల మంది భోజనం చేస్తురన్న ఎమ్మెల్యే ఎంజీఆర్ పాతపట్నం నియోజకవర్గం బస్టాండ్ దగ్గర మేజర్ పంచాయతీ వద్ద నూతనంగా నిర్మించిన అన్న క్యాంటీన్ ప్రారంభించిన అనంతరం మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శ్రీ మామిడి గోవిందరావు ఎంజీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద ప్రజల ఆకలి తీర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా గతంలో 269 అన్న క్యాంటీన్లు ప్రారంభించగా, 2019-24 మధ్య కాలంలో అవి నిలిచిపోయాయని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం మళ్లీ 207 అన్న క్యాంటీన్లను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు.మిగిలిన క్యాంటీన్లను కూడా దశల వారీగా పునఃప్రారంభం చేస్తామని తెలిపారు. ప్రస్తుతం ప్రతి రోజు లక్షలాది మంది పేదలు అన్న క్యాంటీన్ల ద్వారా లబ్ధి పొందుతున్నారని,భోజనం అందిస్తూ ప్రభుత్వం గొప్ప సేవ చేస్తోందన్నారు.ప్రజలకు మాత్రం తక్కువ ధరలో నాణ్యమైన ఆహారం అందిస్తున్నామని చెప్పారు.అదేవిధంగా సబ్సిడీ కింద ప్రభుత్వం భారీగా నిధులు ఖర్చు చేస్తోందని, ఇప్పటివరకు కోట్ల రూపాయలు వెచ్చించినట్లు వివరించారు. భవిష్యత్తులో మరిన్ని క్యాంటీన్లు ప్రారంభించి పేదలందరికీ అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యమని తెలిపారు.అన్న క్యాంటీన్ పథకాన్ని స్వచ్ఛంద సంస్థలు, దాతలు సహకారంతో మరింత బలోపేతం చేస్తామని చెప్పారు.పేద ప్రజలకు తక్కువ ధరలో మంచి ఆహారం అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే ఎంజీఆర్ స్పష్టం చేశారు.

## రజస్వల మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్.



**ప్రజా జ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. పాతపట్నం** నియోజకవర్గం హిరమండలం మండలం కల్లట గ్రామానికి చెందిన కొప్పురోతు సింహాచలం ఉ సుమ దంపతుల కుమార్తె "యోజిత" రజస్వల మహోత్సవంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు .ఆయనతో పాటు స్థానిక నాయకులు వున్నారు.

## ఒనుకొండగ్రామ పాఠశాలకు తండ్రి ఉపాధ్యాయుడా. లేక కొడుకా అనేదేప్రశ్న.



**అనంతగిరి మండలం. ఏప్రిల్ 15. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం పెద్ద బిడ్డ స్కూల్ కాంప్లెక్స్ పరిధి ఓనుకొండ గ్రామానికి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడిగా సిరగం లచ్చన్న విధులు నిర్వహించవలసి ఉండగా లచ్చన్న స్థానంలో ఉపాధ్యాయుడు కుమారుడు పాఠశాలలో విధులు నిర్వహిస్తూ పిల్లలకు వచ్చిరాని విద్యా బోధన నిర్వహిస్తున్న దృశ్యం స్థానిక విలేకరులకు కనిపించింది. ఉపాధ్యాయుడు పనితీరుపై విలేకరులు ఆరా తీయగా కొన్ని నెలల నుండి ఉపాధ్యాయుడు పాఠశాలకు రావటం లేదని తండ్రికి బదులు కొడుకువస్తున్నాడని గ్రామస్తుల ద్వారా అందిన సమాచారం. ఈ విషయంపై పెద్ద బిడ్డ స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం నువిలేకరులు వివరణ కోరగా పొంతనలేని సమాధానం ఇచ్చారు. అదేవిధంగా ఎం.ఈ.ఓ కు సమాచారం తెలుపగా తనకు ఏమీ తెలియదని చేతులెత్తారు. మరి ఈ పాఠశాలకు ఉపాధ్యాయుడు ఎవరు తండ్రి. లేక కొడుకా విద్యాశాఖ అధికారులు వివరణఇవ్వాల్సి ఉంది.

## టిడిపి జాతీయ కార్యనిర్వహక అధ్యక్షునిగా నారా లోకేష్


**- మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఆంధ్రరాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ మొకర ఆదిబాబు**



**గన్నవరం , ప్రజాజ్యోతి న్యూస్** :యువగళం రథ సారథి యువనేత , రాష్ట్ర విద్యా, ఐటీ,ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ ను గన్నవరం విమానాశ్రయంలో ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ మొకర ఆదిబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సమావేశంలో టిడిపి పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన తర్వా మోతాదుసారిగా గన్నవరంలో కలవడంతో ఆయన ఘనంగా స్వాగతం పలికారు. టిడిపి జాతీయ కార్యనిర్వహక అధ్యక్షునిగా నియామకం కావడం పార్టీ ప్రస్తానంలోనే ఒక సువర్ణ అధ్యాయమని ,నారా లోకేష్ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం చెందుతుందని ఈ సందర్భంగా తెలిపారు.

## ఇంటర్ లో 984 సాధించిన దొంగల శృతి






**ఏప్రిల్ 15 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-** కూడేరు మండలం మరుట్ల రెండ వ కాలనీ గ్రామానికి చెందిన దొంగల శ్రీనివాస్ రెడ్డి, దొంగల సరస్వతి కూతురు దొంగల శృతి విజ్ఞాన్ జూనియర్ కాలేజీలో ఇంటర్లో 1000 మార్కులకు కాను 984 మార్కులు సాధించింది. తమ కూతురుకు 984 మార్కులు రావడంతో తల్లిదండ్రులు ఇటు బంధువులు అందరూ కూడా సంతోషం వ్యక్తం పరిచారు.

## గడ్డివాములు దగ్ధం



**హోళగుంద, ఏప్రిల్ 15, ప్రజా జ్యోతి న్యూస్** - మండల పరిధిలోని సులువాయి గ్రామంలో మంగళవారం సుమారు 11 గంటల సమయంలో గ్రామానికి చెందిన రైతులు వసంత కుమార్,ఈరన్న, రమేష్,పరుశురాం లకు చెందిన 6 గడ్డివాములు ప్రమాదవశాత్తు దగ్ధమైనట్లు గ్రామస్తులు తెలిపారు. మంటల్లో కాలుతున్న గడ్డివాములను గమనించిన స్థానికులు ఆలూరు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో అగ్నిమాపక సిబ్బంది గ్రామానికి చేరుకొని మంటలను ఆర్పినప్పటికీ,అప్పటికే గడ్డివాములు మంటల్లో కాలి అయ్యాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు, గ్రామస్తులు కోరారు.

# ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల విజయం










**అధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులు**

**చాగలమర్రి , ఏప్రిల్ 15( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** 2025-2026 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ ఫలితాలలో చాగలమర్రిలోని వాసవి జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు అత్యధిక మార్కులతో విషయం సాధించారు. బుధవారం వచ్చిన ఫలితాలలో తాలుక స్థాయిలో ప్రతిభ చాటారు. 7 మంది విద్యార్థులు 900 లు మార్కులకు పైగా సాధించి కళాశాలకు మంచి పేరు తెచ్చారని కళాశాల ప్రిన్సిపల్ శివరాంరెడ్డి, సీఈవో రామ కృష్ణ భగవాన్ అన్నారు. విద్యార్థులకు కృషి, అధ్యాపకుల బోధనలు, ఫలితాలకు సాధ్యమయ్యాయని వారు తెలిపారు. విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు, కళాశాల కరస్పాండెంట్ రమణ గుప్తా, డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రఘురాం, కృష్ణం శివప్రసాద్, సెక్రటరీ బొడ్డు పుల్లారెడ్డి, విద్యాసాగర్, కోశాధికారి రామ శేషయ్య, సభ్యులు మాధవ్, అధ్యాపకులు, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా యువతనేత కొత్తపల్లి ఆశిష్ లాల్ నియామకం

**పదవి మరింత బాధ్యత పెంచింది పార్టీ అభివృద్ధి కోసం నా సాయశక్తుల కృషి చేస్తా ఆశిష్**





**తాళ్లపూడి, ఏప్రియల్15, ప్రజాజ్యోతి న్యూస్** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం రాష్ట్ర కమిటీలకు సంబంధించిన జాబితాను విడుదల చేశారు ఈ జాబితాలో కొవ్వూరు నియోజకవర్గం నుండి ఎస్సీ కమిషన్ చైర్మన్ మాజీ మంత్రి కే.ఎస్ జవహర్ తనయుడు కొత్తపల్లి ఆశిష్ లాల్ ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు విలువడ్డాయి కార్యకర్త నుండి మొదలైన ఆశిష్ రాజకీయ ప్రస్థానం టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులుగా రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులుగా, రాజానగరం నియోజకవర్గ పరిశీలకులుగా పార్టీకి విశేష సేవలు అందించారు .వారి సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం తగిన ప్రాధాన్యత ఇస్తూ పార్టీలో రాష్ట్ర కార్యదర్శిగా సుముచిత స్థానం కల్పించింది ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రస్తుత మంత్రి లోకేష్ చేపట్టిన పాదయాత్రలో లోకేష్ వెంట రాష్ట్రమంతా నడుస్తూ తోడుగా ఉన్నారు. ఈ సందర్భంగా ఆశిష్ మాట్లాడుతూ రాష్ట్ర కార్యదర్శి పదవి మరింత బాధ్యత పెంచిందని పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తే పార్టీ తగిన గుర్తింపు తప్పకుండా ఇస్తుందని ప్రజల్లోకి పార్టీని మరింత విస్తృతంగా తీసుకువెళ్లేలా తన వంతు కృషి చేస్తానని తనపై ఎంతో నమ్మకంతో బాధ్యతను అప్పచెప్పిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన ఆశిష్ కు తూర్పుగోదావరి జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షులు రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, కొవ్వూరు నియోజకవర్గ యువ నాయకులు ఎస్ రాజీవ్ కృష్ణ, అల్లూరి విక్రమాదిత్య, నామా సురేంద్ర కుమార్, సిద్దన రాధాకృష్ణ, ఏఎంసీ మాజీ చైర్మన్ లు బూరుగుపల్లి వీరరాఘవులు, వేగి చిన్నా మరియు కొవ్వూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో తాటాకు ఇల్లు దగ్ధం

### కట్టుబట్టలతో రోడ్డున పడ్డ నిరుపేద కుటుంబం

### రూ. 5 లక్షల నగదు, నిత్యావసరాలు అగ్నికి ఆహుతి

### మా పరిధి కాదన్న భద్రాచలం ఫైర్ స్టేషన్.. సిపిఎం నేత ఐ.వి. ఆగ్రహం



**ఎటపాక, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):**ఎటపాక మండలం గుండాల గ్రామ పంచాయతీ పరిధిలోని గోళ్ళగట్ట గ్రామంలో బుధవారం మధ్యాహ్నం సంభవించిన భారీ అగ్నిప్రమాదంలో ఒక నిరుపేద కుటుంబం సర్వం కోల్పోయి వీధిన పడింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా బుద్ధుల లక్ష్మి, బుద్ధుల సీతారాములుకు చెందిన తాటాకు ఇల్లు పూర్తిగా కాలి బూడిదైంది. బుధవారం మధ్యాహ్నం గం. 2:30 నిమిషాల సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఈ ప్రమాదం జరిగింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పినప్పటికీ, ఆస్తి నష్టం భారీగా సంభవించింది. ఇంట్లో భద్రపరుచుకున్న సుమారు ఐదు లక్షల రూపాయల నగదుతో పాటు బియ్యం, మంచాలు, గిన్నెలు, బట్టలు, బీరువాలు మరియు రోజువారీ వాడుకునే వస్తువులన్నీ అగ్నికి ఆహుతయ్యాయి. కేవలం సామాగ్రి మాత్రమే కాకుండా.. కుటుంబానికి అత్యంత కీలకమైన రేషన్ కార్డు, బ్యాంకు మరియు పోస్టల్ ఖాతా పుస్తకాలు, ఉపాధి హామీ జాబ్ కార్డు, డ్వాక్రా పుస్తకాలు, ఇతర గుర్తింపు కార్డులు అన్నీ కాలిపోయాయి. దీంతో ఆ కుటుంబ సభ్యులు కట్టుబట్టలతో మిగిలి కన్నీరుమున్నీరవుతున్నారు. ప్రమాద విషయం తెలుసుకున్న సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఐ.వి., స్థానిక పార్టీ నాయకులతో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. బాధితులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఇదే సమయంలో విఆర్ఓ దేవయ్య గ్రామానికి చేరుకుని జరిగిన ఆస్తి నష్టంపై ప్రాథమిక వివరాలను సేకరించి నివేదిక రూపొందించారు. ఈ సందర్భంగా సిపిఎం నేత ఐ.వి. మాట్లాడుతూ.. ఇల్లు కాలుతున్న సమయంలో భద్రాచలం ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించగా, "అది మా పరిధిలోకి రాదు.. మేము రాము" అంటూ బాధ్యతారాహిత్యంగా సమాధానం చెప్పడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజన జరిగిన నాటి నుండి నేటి వరకు ఎటపాక మండలానికి ప్రత్యేక ఫైర్ స్టేషన్ లేకపోవడం వల్ల ఏటా ప్రజలు ఆస్తులు కోల్పోతూ తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి సర్వం కోల్పోయిన లక్ష్మి, సీతారాముల కుటుంబాన్ని ఆదుకోవాలని, వారికి నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

# 37 ఏళ్ల నిరంతర సేవకు గుర్తింపు

**టీడీపీ కార్యదర్శిగా బిర్రు గురప్ప(సంతోష్)**





**జమ్మలమడుగు టౌన్ ఏప్రిల్ 15 ( ప్రజా జ్యోతి న్యూస్)** తెలుగుదేశం పార్టీ ప్రకటించిన నూతన కమిటీలో రాష్ట్ర కార్యదర్శిగా నియామకమైన బిర్రు గుర్రప్ప అలియాస్ సంతోష్ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. గత 37 సంవత్సరాలుగా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా ఆయన చేసిన సేవలను పార్టీ అధిష్టానం గుర్తించింది. బిర్రు గుర్రప్ప రాజకీయ ప్రస్థానం ఇలా అంచెలంచెలుగా ఎదుగుదల సంతోష్ గత మూడు దశాబ్దాలకు పైగా పార్టీలో వివిధ కీలక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. మండల తెలుగు యువత కార్యదర్శి, మండల ఫుడ్ కమిటీ సభ్యులు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు, వివిధ నియోజకవర్గాల పరిశీలకులు, జమ్మలమడుగు మార్కెట్ యార్డ్ డైరెక్టర్, జిల్లా తెలుగు యువత కార్యదర్శి, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రచార కార్యదర్శి, కడప జిల్లా టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇలా ఆయన పలు పదవిలో పార్టీకి సేవలు అందించారు.ప్రస్తుతం టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. బిర్రు గుర్రప్ప అలియాస్ సంతోష్ మాట్లాడుతూ అధినాయకత్వానికి కృతజ్ఞతలు తన కష్టాన్ని గుర్తించి రాష్ట్రస్థాయి పదవిని కట్టబెట్టినందుకు పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకి, యువనేత నారా లోకేష్ కి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే తనకు ఈ పదవి రావడంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు సి. భూపేష్ రెడ్డి కి,నాయకులు రెడ్డప్పగారి శ్రీనివాస్ రెడ్డి కి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు. "పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత ఉత్సాహంతో కృషి చేస్తాను."

## సోలార్ ప్లాంట్‌లో అగ్నిప్రమాదం

**ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** బుధవారం మైలవరం మండలం దొడియం ప్రాంతంలోని సోలార్ ప్లాంట్‌లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అధిక ఎండ తీవ్రత కారణంగా సబ్‌స్టేషన్‌లో అకస్మాత్తుగా మంటలు చెలరేగినట్లు సమాచారం. మంటలు వేగంగా వ్యాపించి, భారీగా నల్ల పొగ ఆకాశాన్ని కమ్మేసింది.ఈ ఘటనలో సబ్‌స్టేషన్‌లోని పరికరాలు దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. అగ్నిప్రమాదం కారణంగా సమీప ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగినట్లు సమాచారం. అయితే ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని ప్రాథమిక సమాచారం.ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.



## మైలవరం మండలం లో ఉరుసు ఏర్పాట్లు



**ఏప్రిల్ 15 మైలవరం ప్రజా జ్యోతి న్యూస్** మైలవరం మండలం పీర్ గైబున వల్లీ దర్గా వద్ద 16-04-2026 తేదీన జరగనున్న ఉరుసు సందర్భంగా ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ప్రిముల్ కంపెనీ వారి సహకారంతో మైలవరం ఎస్సై డాక్టర్ సి శ్యామ్ సుందర్ రెడ్డి కానిస్టేబుల్ ఖాజా దర్గా ప్రాంగణంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు.భక్తులకు, వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు దర్గా పరిసర ప్రాంతంలో ఉన్న కంపచెట్లు, రాళ్లను తొలగించి పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశారు. ఉరుసుకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతారని భావించి ముందస్తుగా ఈ చర్యలు చేపట్టడం జరిగింది.అదేవిధంగా మైలవరం మ్యూజియం పరిసర ప్రాంతంలో ఉన్న కంపచెట్లు, చెత్త చెదారాన్ని కూడా శుభ్రం చేయించి పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చారు. ఈ ఏర్పాట్లతో ఉరుసు కార్యక్రమం సజావుగా, భక్తులకు సౌకర్యవంతంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

## పీర గైబుసా దర్గా ఉరుసు ఏర్పాట్లపై అధికారుల పర్యవేక్షణ






**మైలవరం (ప్రజా జ్యోతి న్యూస్):** మైలవరం పట్టణంలోని పీర్ గైబుసా దర్గా వద్ద నిర్వహించనున్న ఉరుసు కార్యక్రమం సందర్భంగా పోలీసు అధికారులు ముందస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా( ఎస్ డి పి ఓ) కె. వెంకటేశ్వరరావు, అర్బన్ సి ఐ సి. భాస్కర్ రెడ్డి, ఎస్ ఐ డాక్టర్ సి శ్యామ్ సుందర్ రెడ్డి దర్గా ను సందర్శించి, ఏర్పాట్లను సమీక్షించారు.ఉరుసు సందర్భంగా భక్తుల రద్దీ దృష్ట్యా పార్కింగ్, విద్యుత్, తాగునీటి సరఫరా వంటి అంశాలను అధికారులు పరిశీలించారు. కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు నిర్వాహకులతో మాట్లాడి అవసరమైన సూచనలు ఇచ్చారు. ఏవైనా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. భక్తులు ప్రశాంతంగా, భద్రంగా ఉరుసు కార్యక్రమంలో పాల్గొనేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు.

## పోడు భూముల సర్వేలకు వెంటనే సర్వేయర్ల నియామకం చేయాలి

**కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించిన సీపీఎం నేతలు, గ్రామస్తులు**



**ఎటపాక, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా ఎటపాక మండలం గుండాల పంచాయతీ పరిధిలోని గోళ్ళగట్ట గ్రామంలో పోడు భూముల సర్వే నిర్వహించేందుకు సర్వేయర్ లేకపోవడంతో వెంటనే సర్వేయర్లను నియమించి సర్వే చేపట్టాలని కోరుతూ చింతూరు ఐటీడీఏ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్‌కు బుధవారం వినతి పత్రం సమర్పించారు. గ్రామంలో పోడు భూముల సమస్యలు తీవ్రంగా ఉన్నప్పటికీ సర్వే లేకపోవడం వల్ల రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బుద్దుల భద్రయ్య (పెసా ఉపాధ్యక్షులు), సీపీఎం శాఖ కార్యదర్శి పెనుమల భీష్మారావు (పెసా కార్యదర్శి)తో పాటు గోళ్ళగట్ట గ్రామస్తులు పాల్గొన్నారు.

## డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ విడుదల ప్రజలు పరిశీలించాలని పిలుపు



**కూనవరం, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):** ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు బుధవారం కూనవరం మండలంలోని 16 గ్రామపంచాయతీలకు సంబంధించిన గ్రామ పంచాయతీ ఎన్నికల డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్‌ను అధికారికంగా ప్రచురించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో జగన్నాథరావు మాట్లాడుతూ, ప్రచురించిన డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను గ్రామస్థులు, ఓటర్లు తప్పనిసరిగా తమ తమ గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పరిశీలించాలని కోరారు. ఓటర్ల వివరాల్లో ఎలాంటి తప్పులు, మార్పులు అవసరమైతే నిర్ణీత గడువులోగా అభ్యంతరాలు తెలియజేయాలని సూచించారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రతి ఓటరు భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని, అందరూ జాబితాను పరిశీలించి సవరణలకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# హెల్మెట్ తప్పనిసరి... ప్రాణరక్షే లక్ష్యం బాపట్లలో ఎస్పీ ఆకస్మిక తనిఖీ





**బాపట్ల ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టాన్ని తగ్గించడం లక్ష్యంగా నిర్వహిస్తున్న శిరోరక్ష ప్రాణరక్ష కార్యక్రమాన్ని బాపట్ల పట్టణంలో జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆకస్మికంగా తనిఖీ చేసి అవగాహన చర్యలను పరిశీలించారు. హెల్మెట్ వినియోగంపై ప్రజల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.బాపట్ల పట్టణంలోని ప్రధాన కూడళ్లలో కొనసాగుతున్న అవగాహన కార్యక్రమాలను ఎస్పీ స్వయంగా పరిశీలించి, పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. హెల్మెట్ ధరించి ప్రయాణిస్తున్న వాహనదారులను అభినందిస్తూ, వారి బాధ్యతాయుత వైఖరిని ప్రశంసించారు.అదేవిధంగా హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వారిని ఆపి కౌన్సిలింగ్ నిర్వహించారు హెల్మెట్ ధరించకపోతే జరిగే ప్రమాదాలు, తల గాయాల తీవ్రత గురించి వివరించి, ప్రతి ప్రయాణంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, గత 15 రోజులుగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. హెల్మెట్ అనేది కేవలం చట్టపరమైన నియమం మాత్రమే కాదు... అది ప్రాణాలను కాపాడే రక్షాకవచం. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని హెల్మెట్ ధరించాలి అని అన్నారు.అదేవిధంగా ఈ నెల 16వ తేదీ నుంచి నో హెల్మెట్ నో ఫ్యూయల్ విధానాన్ని కఠినంగా అమలు చేస్తామని, హెల్మెట్ లేకుండా ప్రయాణించే వారిపై చలానాలు విధించడం కూడా ప్రారంభమవుతుందని స్పష్టం చేశారు.ప్రమాదాల నివారణలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.శిరోరక్ష. ప్రాణరక్ష. కార్యక్రమం ద్వారా బాపట్లలో హెల్మెట్ వినియోగంపై అవగాహన మరింత పెరుగుతోందని అధికారులు తెలిపారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో 'ఆరోగ్య భాగ్యం'

**పోషణ్ పక్వాడా పక్షోత్సవాలతో గ్రామాల్లో ఆరోగ్య అవగాహన జోరు**
**ఈ నెల 23 వరకు పోషణ్ పక్వాడా కార్యక్రమాలు**
**గర్భిణులు -- బాలింతలు -- చిన్నారులపై ప్రత్యేక దృష్టి**
**పౌష్టికాహారం, టీకాలు, ఆరోగ్య సంరక్షణపై అవగాహన**
**ఆటలు, ప్రదర్శనలతో గ్రామస్తులకు సందేశం**





**ఎటపాక, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):**వేసవి కాలంలో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు మెరుగైన ఆరోగ్య సంరక్షణ అందించడమే లక్ష్యంగా దేశవ్యాప్తంగా పోషణ్ పక్వాడా పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఐసీడీఎస్ పీవో అరుణ తెలిపారు. ఎటపాక మండలం నందిగామ అంగన్‌వాడీ కేంద్రంలో ఆమె ఆదేశాల మేరకు ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు పావని ఆధ్వర్యంలో బుధవారం పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పావని మాట్లాడుతూ, ఈ నెల 9న ప్రారంభమైన కార్యక్రమాలు 23 వరకు కొనసాగుతాయని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ఇంటింటికీ వెళ్లి చిన్నారుల పౌష్టికాహారంపై ప్రత్యేక అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, విశ్రాంతి నియమాలు, జాగ్రత్తలను వివరించారు. బాలింతలు ఆరోగ్య సూచనలు తప్పనిసరిగా పాటించాలని, అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న పౌష్టికాహారాన్ని వినియోగించాలని సూచించారు. ఏడాది వయస్సు దాటిన పిల్లలకు సరైన ఆహారం, టీకాలు, ఆరోగ్య సంరక్షణపై పూర్తి అవగాహన ఉండాలని తెలిపారు. ప్యాకెట్లలో నిల్వ ఆహారం వాడకూడదని, తాజా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు తీసుకోవాలని సూచించారు. జంక్ ఫుడ్ వల్ల అధిక బరువు, మధుమేహం, రక్తపోటు, మూత్రపిండాల సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. తృణధాన్యాలతో చేసిన ఆహారం ఆరోగ్యానికి మంచిదని తెలిపారు. పిల్లలకు వ్యాయామం, ఆటలు అలవాటు చేయాలని, సెల్‌ఫోన్‌లకు అలవాటు చేయడం భవిష్యత్తులో సమస్యలకు దారితీస్తుందని పేర్కొన్నారు. అనంతరం పౌష్టికాహారం తయారీపై ప్రదర్శన నిర్వహించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుడి ముఖంలో చిరునవ్వు.. భీమిరెడ్డికి ఎలక్ట్రికల్ స్కూటీ పంపిణీ



**కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా అందజేత**

**కూనవరం, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):** ఎన్నాళ్లో వేచిన ఉదయం.. ఆ నిరుపేద వికలాంగుడి జీవితంలో వెలుగులు నింపింది. గత కొన్నేళ్లుగా పాత మూడు చక్రాల సైకిల్‌పైనే నెట్టుకొస్తున్న తన జీవన యానానికి ఎలక్ట్రికల్ స్కూటీ రూపంలో కొత్త వేగం తోడైంది. కూనవరం మండలం చూచిరేవులగూడెం పంచాయతీ ఐటిడిఏ ఫామ్ నివాసి వల్ల భీమిరెడ్డికి బుధవారం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఎలక్ట్రికల్ స్కూటీని అందజేశారు.

**ఎన్టీఆర్ ఇచ్చిన సైకిలే ఇన్నాళ్లూ ఆధారం..**

వల్ల భీమిరెడ్డి గతంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారకరామారావు హయాంలో వికలాంగుల కోటాలో పొందిన మూడు చక్రాల సైకిల్‌ను ఇన్నాళ్లూ కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చారు. అదే ఆయనకు జీవనాధారంగా మారింది. అయితే, కాలక్రమేణా ఆ సైకిల్ తుప్పు పట్టి, పూర్తిగా పాడైపోవడంతో గత ఆరు నెలలుగా భీమిరెడ్డి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

**పీఓ హామీ.. కలెక్టర్ చొరవ..**

తమ కష్టాలను వివరిస్తూ ఆరు నెలల క్రితం ఐటిడిఏ పీఓకు ఎలక్ట్రికల్ స్కూటీ కావాలని భీమిరెడ్డి వినతిపత్రం సమర్పించారు. స్పందించిన పీఓ, అతనికి త్వరలోనే స్కూటీ ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో బుధవారం చింతూరు ఐటిడిఏ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్, ఐటిడిఏ పీఓ శుభం నొక్వాల్ చేతుల మీదుగా భీమిరెడ్డికి నూతన ఎలక్ట్రికల్ స్కూటీని అందజేశారు.

**అధికారులకు కృతజ్ఞతలు..**

చిన్నపాటి విన్నపాన్ని మన్నించి, తన కష్టాన్ని గుర్తించి ఎలక్ట్రికల్ స్కూటీని అందజేసిన కలెక్టర్ దినేష్ కుమార్.కి, పీఓకి భీమిరెడ్డి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇన్నాళ్లూ పాత సైకిల్‌తో పడ్డ కష్టాలు తీరాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

# పట్టు రైతులకు ఊరట బకాయిల చెల్లింపులపై కలెక్టర్ హామీ



**కూనవరం ప్రజాజ్యోతి ఏప్రిల్ 15 :**ఐటిడిఏ చింతూరులో జరిగే గ్రీవెన్స్ కి విచ్చేసిన పోలవరం జిల్లా కలెక్టర్ పట్టు రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పట్టు పారిశ్రమ రైతులు సమస్యలు మరియు వారికి రావాల్సిన బకాయిల గురించి సుమారుగా 30 నిమిషాలు పాటు అడిగి తెలుసుకున్నారని కొక్కెరపాటి రవీంద్ర అన్నారనీ ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టు పారిశ్రమ రైతులు కు రావలసి బకాయిలు చెల్లిస్తామని అదేవిధంగా కోటి నలభై లక్షలు కూలి వేతనం గురించి పట్టు పారిశ్రామికు సంబంధించి అడిషనల్ డైరెక్టర్ గారితో కలెక్టర్ స్వయంగా చరవాణి (ఫోన్ లో) మాట్లాడి బకాయిల గురించి అడిగి తెలుసుకుని తక్షణమే పట్టు పారిశ్రమ రైతులు మరియు కూలీల బకాయిలు ఇతర చెల్లింపూలు 1.47 లక్షలు విడుదల చేసే విధంగా అడిషనల్ డైరెక్టర్ గారితో మాట్లాడారనీ.అదేవిధంగా 3.80 లక్షలు పైచిలుకు పట్టు కాయలని చత్తీస్గడ్ రాష్ట్రం లో పట్టు కాయలు కొనే కాంట్రాక్టర్లను సమాచారం అందించామని వారిని పిలిపించి తక్షణమే వాటిని వేలం పాట పెట్టి ఆ డబ్బులు చెల్లిస్తామని భవిష్యత్తులో ఏటువంటి సమస్య ఎదురుగా కాకుండా రాష్ట్ర ప్రభుత్వంతో స్వయంగా మాట్లాడి సమస్య తావు లేకుండా కృషి చేస్తానాని కలెక్టర్ హామీ ఇచ్చారనీ సమస్య త్వరగా పరిష్కారం కాకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని పట్టు రైతులు ఈ సందర్భంగా కలెక్టర్ గారికి తెలియజేసారని కొక్కెరపాటి రవీంద్ర తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టు రైతులు, కూలీలు పట్టు చీర కట్టు ట్రైనర్లు ప్రయివేట్ గ్రానైజర్లు తదితరులు పాలుగొన్నారు

# సి బి ఎస్ సి10వ తరగతి ఫలితాల్లో టాపర్స్‌గా బీరం శ్రీధర్ రెడ్డి ఇంటర్నేషనల్ స్కూల్




**లక్కిరెడ్డిపల్లి, ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి** విడుదలైన 10వ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో బీరం శ్రీధర్ రెడ్డి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి రాయలసీమ స్థాయిలో టాపర్స్‌గా నిలిచారు.విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల సహకారం కలిసి ఈ విజయాన్ని సాధించాయి. పాఠశాల విద్యార్థుల్లో అఖిలేష్ యాదవ్ 487/500 మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు. నవ్య జలాని ఇద్దరూ 479/500 మార్కులతో మెరిశారు. వీ సౌమ్య 477/500, హరి చరణ్ 476/500, నితిక్ పరిణయ్ 474/500, తన్విత 470/500 మార్కులు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. ఈ విజయంపై పాఠశాల కరస్పాండెంట్ సుబ్బా రెడ్డి సరస్వతమ్మ స్వాతి హర్షం వ్యక్తం చేశారు. "విద్యార్థుల పట్టుదల, ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల నమ్మకం ఈ మూడు కలిసి వచ్చిన ఫలితమే ఇది" అని వారు పేర్కొన్నారు.శ్వేత మాట్లాడుతూ, "మన విద్యార్థులు సాధించిన ఈ ఫలితాలు చాలా గర్వంగా ఉన్నాయి.అందరి నిరంతర సహకారం వల్లే ఈ విజయాన్ని సాధించగలిగాం" అని తెలిపారు.ఈ ఫలితాలతో బీరం శ్రీధర్ రెడ్డి ఇంటర్నేషనల్ స్కూల్ మరోసారి తన ప్రతిష్టను నిలబెట్టుకుని,భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని సంకల్పంతో ముందుకు సాగుతోంది.

# రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన ఇందిరా ప్రియదర్శినికి శాలువా కప్పి సత్కరించిన పలు టిడిపి నేతలు...!!!




**జి.కొండూరు :( ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** మండల కేంద్రమైన జి. కొండూరుకు చెందిన రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ ఇరిగేషన్ డైరెక్టర్ ఇందిరా ప్రియ దర్శిని కి తెలుగుదేశం పార్టీ అధిష్టానం బుధవారం రాష్ట్ర కార్యదర్శి గా ప్రకటించడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు కందుల విశ్వకుమార్ తెలుగుదేశం పార్టీ మాజీ గ్రామపంచాయతీ అధ్యక్షులు వెంకటేశ్వరరావు (బుల్లి )రైతు సంఘ ప్రధాన కార్యదర్శి అంకేం సురేష్,యూనిట్ ఇంచార్జ్ బెజవాడ గణపతి పలు టిడిపి నేతలు ఇందిరా ప్రియదర్శినికి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికి సరైన గుర్తింపు లభిస్తుందని అనటానికి ఇదే నిదర్శమని అన్నారు.

# కొండపల్లి కి ముద్రగడ గిరి పరామర్శ



**కాకినాడ జిల్లా పత్తిపాడు నియోజకవర్గం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ .వి ప్రసాద్** అన్నవరం వైస్సార్సీపీ నాయకులు కొండపల్లి అప్పారావు ఇటవల హార్ట్ ఆపరేషన్ చేయించుకున్న సందర్భంగా వైస్సార్సీపీ ప్రత్తిపాడు ఇంచార్జి ముద్రగడ గిరి పరామర్శించి యోగ క్షేమాలు తెలుసుకొని త్వరగా కోలుకోవాలని సూచించారు, ఈ సందర్భంగా అన్నవరం లో ఇటీవల కాలుకి ఆపరేషన్ చేయించుకున్న మరో వైస్సార్సీపీ నాయకులు ఇండగబిల్లి సత్తిబాబు కాలుకి ఆపరేషన్ చేయించుకున్న వారిని కూడా పరామర్శించారు, ఇటవల అన్నవరం లో పాస్టర్ యేసుదాసు గారి పెద్ద కుమారులు పుత్ర శోకం తో వున్న కారణంగా వారిని కూడా పరామర్శించారు ఈ కార్యక్రమం లో ఆయనతో పాటు స్థానిక పట్టణ అధ్యక్షులు ఆసిన శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి జమీల్, నరాల శ్రీనివాస్, సరమర్ల మధుబాబు, గణేసుల బాబ్జి, దడాల సతీష్, అల్లాడ సూరిబాబు, ఈర్లు శ్రీనివాస్, బొబ్బిలి వెంకన్నబాబు, కొల్లు చిన్న, తాటిపాక కృష్ణ, నాగార్జున తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ మహేష్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పామిడి అభివృద్ధి సంఘం నాయకులు



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** పామిడి ప్రభుత్వ ఆసుపత్రి నూతన మెడికల్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ మహేష్ కుమార్ ని పామిడి అభివృద్ధి సంఘం నాయకులు వి. బుజ్జిబాబు, ఎం. సి. షఫీ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నాయకులు డాక్టర్ మహేష్ కుమార్ కి పూలమాల,శాలువా అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పామిడి ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఆయన కీలక పాత్ర పోషించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే రోగులకు సకాలంలో వైద్యం, అవసరమైన సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే ఆసుపత్రిలో అవసరమైన మౌలిక వసతులు, సిబ్బంది సమస్యలు వంటి అంశాలపై కూడా చర్చించారు. ఆసుపత్రి అభివృద్ధి కోసం తమ వంతు సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని నాయకులు తెలిపారు.డాక్టర్ మహేష్ కుమార్ కూడా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని, అందరి సహకారం అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అభివృద్ధి సంఘం సభ్యులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా నియమితులైన శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ కి అభినందనలు...!”







## పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు....!!!

**జి.కొండూరు :( ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** మైలవరం నియోజవర్గ శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా నియమితులైనందుకు బుధవారం రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ అంకిమిందిరా ప్రియదర్శిని రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అంకెం సురేష్ పుష్పగుచ్చాలు ఇచ్చి శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు బీసీ సంఘ నాయకులు పటా పంచుల నరసింహారావు అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులు బేతపూడి చిన్న నరసయ్య తదితరులు ఎమ్మెల్యే ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రంలో...8వ పోషణ పక్వాడ కార్యక్రమం



**దువ్వూరు, ఏప్రిల్ 15 ( ప్రజా జ్యోతి )** రాష్ట్ర స్థాయి 8 వ పోషణ పక్వాడ కార్యక్రమం మండల పరిధిలోని కానగూడూరు సెక్టార్ నేలటూరు అంగన్వాడీ కేంద్రాల్లో రాష్ట్ర స్థాయి 8వ పోషణ పక్వాడ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తల్లి తండ్రులు గర్భవతులు బాలింతలు జంక్ ఫుడ్ వినియోగం మితి మీరిన ఉప్పు మరియు నూనె వాడకం వలన కలిగే ఆరోగ్య నష్టాలు పై కళావతి సూపెర్వైజర్ అవగాహన కల్పించారు.ప్రతి బిడ్డ 0నుండి 2 సంవత్సరాల లోపు 1000 రోజుల సంరక్షణ అత్యంత కీలకం అని ఈ దశ లో నే 80 శాతం మెదడు జరుగుతుంది అని కళావతి సూపెర్వైజర్ వివరించారు.చిన్నపిల్లలకు మొబైల్ స్క్రీన్ వినియోగం వలన కలిగే మానసిక శారీరక సమస్యలు చర్చించబడింది పౌస్టికహారము ప్రాముఖ్యత పోషకాహార లోపం వలన పిల్లల ఎదుగుదల పై కలిగే దుష్ప్రభావాలు ఊబకాయం మధుమేహం ఏకాగ్రత లోపం వంటి అంశాలు పై అవగాహన కల్పించారు.ఫుడ్ స్టాల్ ద్వారా మంచి ఆహారం మరియు జంకు ఫుడ్ మధ్య తేడాలు వివరించారు.పాటు వీడియో ల ద్వారా అవగాహన కల్పించి పిల్లలు 0నుండి 2 సంవత్సరాల పిల్లలు 3 నుండి 6 సంవత్సరాల తల్లులు మరియు తండ్రులు తో కలిసి ఆహారం పై ఆటల రూపం లో కార్యక్రమాలు నిర్వహించచి మరియు ప్రతిజ్ఞ చేయించి సాంప్రదాయ మరియు స్థానిక ఆహారాల ప్రాముఖ్యత వివరించారు.ఈ కార్యక్రమం లో హెడ్ మాస్టారు రవీంద్రారెడ్డి స్కూల్ టీచరు సుగుణ అంగన్వాడీ కార్యకర్తలు,అనంత లక్ష్మి,మాధవి,త్రివేణి పాల్గొన్నారు.

## జనగణన-2027 శిక్షణ తరగతులు... పట్టణ అభివృద్ధికి బలమైన పునాది



**బాపట్ల ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మునిసిపల్ కమిషనర్ జి. రఘునాధ రెడ్డి ఆదేశాల మేరకు బాపట్ల పురపాలక సంఘం కౌన్సిల్ హాల్‌లో జనగణన–2027 శిక్షణ తరగతులు నిర్వహించారు. జనగణన ద్వారా సేకరించే ఖచ్చితమైన గణాంకాలు పట్టణ అభివృద్ధికి పునాదిగా నిలుస్తాయని కమిషనర్ తెలిపారు.జనాభా, నివాస పరిస్థితులు, ఉపాధి, విద్య, ఆరోగ్య వివరాల ఆధారంగా భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తామని చెప్పారు. తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధిదీపాలు, ఆరోగ్య కేంద్రాలు, హౌసింగ్, ఉపాధి, పారిశుధ్యం వంటి రంగాల్లో మెరుగుదల సాధ్యమవుతుందని వివరించారు.డేటా సేకరణలో ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రతి ఇంటిని సందర్శించి పూర్తి వివరాలు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక అధికారి సర్వేపల్లి మల్లికార్జున రావు, జిల్లా సైన్స్ అధికారి సాదిక్, మాస్టర్ ట్రైనర్లు, సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## సేవారత్న బిరుదు తో సన్మానం

**సిర్ల వేణుకుమారి.సిర్ల జోగారావు కు ప్రసంసా పత్రం.**



**ప్రజా జ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. పాతపట్నం** ఉత్తరాంధ్రలో ఉత్తమ సర్పంచులు గా మదర్ తెరిసా స్వచ్ఛంద సేవా సంస్థ వరల్డ్ ఆర్గనైజేషన్ వారు సర్వేలో శ్రీకాకుళం జిల్లాలో పాతపట్నం అలాగే ఇచ్చాపురం ఒక అతను సేవారత్న బిరుదుతో సన్మాన పత్రం మరియు గోల్డ్ మెడల్ మెడల్స్‌తో. పాతపట్నం సర్పంచ్ సిర్ల వేణు కుమారి ,మరియు ప్రతినిధి జోగారావు ,కి ఈ బిరుదుతో ప్రశంస పత్రం కూడా ఇచ్చి విశాఖపట్నం దాబా గార్డెన్ . ప్రెస్ క్లబ్ లో మదర్ తెరిసా ఆర్గనైజేషన్ వారు సన్మానం చేసి అందించడం జరిగింది.

## రహదారి నియమాలు పాటించకపోతే కఠిన చర్యలు-ఎస్సై లక్ష్మీకాంతం

--తాగి వాహనం నడిపితే జైలుకే

-- సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానా



**కాకినాడ జిల్లా ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రత్తిపాడు ఎస్సై ఎస్ లక్ష్మీకాంత్ లక్ష్మి కాంతం తెలిపారు.బుధవారం స్థానిక ఇంద్రమాల్ హాస్పిటల్ సమీపంలో ప్రత్యేక డ్రైవ్లో భాగంగా పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించి,సరైన పత్రాలు లేని వాహనాలపై జరిమానాలు విధించారు.అలాగే మద్యం తాగి ప్యాసింజర్ ఆటో నడిపిన ఓ డ్రైవర్ 20 మంది ప్రయాణికులతో ప్రమాదకరంగా ప్రయాణం చేస్తున్నాడు.వెంటనే స్పందించిన పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు ఇతర ధృవపత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు.ద్విచక్రవాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు.రోడ్డు ప్రమాదాలు నివారించే ఉద్దేశంతో వాహనాలు తనిఖీ చేస్తున్నామన్నారు.మద్యం తాగి వాహనాలు నడపితే జైలు శిక్షతో పాటు రూ.10 వేలు అపరాధ రుసుము విధించడం జరుగుతుందన్నారు.మైనర్లకు వాహనాలు ఇవ్వరదన్నారు.ఈ ప్రత్యేక డ్రైవ్లో గోవింద్,మూర్తి తదితరులు ఉన్నారు.

## ఎంఎస్ సాఫ్ట్వేర్‌కు 25 ఏళ్లు పూర్తి కలెక్టర్ చేతుల మీదుగా సర్టిఫికెట్ల ప్రదానం



**బాపట్ల ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పట్టణంలో ఎంఎస్ సాఫ్ట్వేర్ సంస్థ 25 సంవత్సరాలు పూర్తి చేసుకుని 26వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ వాసుదేవ చేతుల మీదుగా కంప్యూటర్ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థినిలకు సర్టిఫికెట్లు అందజేశారు. యువత టెక్నికల్ విద్యలో నైపుణ్యం సాధించి భవిష్యత్తుకు పటిష్టమైన పునాది వేసుకోవాలని కలెక్టర్ సూచించారు.బాపట్లలో ఎంఎస్ సాఫ్ట్వేర్ సంస్థ స్థాపనకు 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్న సంస్థ ప్రతినిధులు, అనంతరం ఆయన చేతుల మీదుగా కంప్యూటర్ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థినిలకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో యువత టెక్నికల్ ఎడ్యుకేషన్‌లో ప్రావీణ్యం సాధించడం అత్యవసరమని పేర్కొన్నారు. చిన్నప్పటి నుంచే సాంకేతిక విద్యపై ఆసక్తి పెంపొందించుకుని, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటే మంచి అవకాశాలు సాధించవచ్చని సూచించారు.సంస్థ డైరెక్టర్లు ఎం. శేష కృష్ణ, ఎం. లక్ష్మి ప్రణతిలను కలెక్టర్ అభినందించారు. విద్యార్థుల శిక్షణలో సంస్థ చూపుతున్న కృషి అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ సాఫ్ట్వేర్ యాజమాన్యం, విద్యార్థినిలు సిహెచ్ జాహ్నవి, ఐ. బిందుప్రియ, పి. మనస్విని తదితరులు పాల్గొన్నారు.

## నేడు విలేఖరుల సమావేశం



**నంద్యాల ఎప్రిల్ = 15 ప్రజాజ్యోతి** నంద్యాల పట్టణం బొమ్మలసత్రం లోని నంద్యాల ఎంపీ శ్రీమతి డాక్టర్ బైరెడ్డి శబరి గారి పార్లమెంట్ కార్యాలయంలో నేడు అనగా గురువారం ఉదయం 10.30 గంటలకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి గారికి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పదవి ఇచ్చినందుకు సీఎం చంద్రబాబు నాయుడు గారికి, మంత్రి నారా లోకేష్ గారికి కృతజ్ఞతలు తెలుపుతూ సంబరాలు జరుపు కుంటున్నాం. మీడియా మిత్రులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బైరెడ్డి అభిమానులు హాజరు కాగలరని మనవిఎంపీ.బైరెడ్డి శభరి

## ఈనెల 19న ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ నందు వాహనాలవేలం పాట..

**కంబదూరు ఏప్రిల్15 (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండలంలోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ నందు గతంలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు ఈనెల అనగా ఏప్రిల్ 17న (శుక్రవారం) ఉదయం 10:30 గంటలకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ సునీల్ కుమార్, మీడియాకు తెలిపారు. ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు వేలంపాట కార్యక్రమం చేపడుతున్నామని వారు చెప్పారు. వేలం పాటలో పాల్గొనదలచిన వారు ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, జిరాక్స్ తీసుకొని ముందస్తు గా 3000 రూపాయలు చెల్లించి టోకెన్ పొందాలన్నారు. వేలంపాటలో వాహనాలను పొందినవారు అందుకు సంబంధించిన మొత్తం జీఎస్టీ అమౌంట్ చెల్లించి వాహనాలను తీసుకువెళ్లాల్సి ఉంటుందని వారు తెలియజేశారు.

## ఐటీ విద్య మంత్రి నారా లోకేష్ కి అభినందనలు...!!!




**జి.కొండూరు :( ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనయుడు, తెలుగు దేశం పార్టీ యువకి శోరం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలాగే ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తనను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పదవి బాధ్యతలు అప్పగించడం పై తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు అంకెం ఇందిరా ప్రియదర్శిని బుధవారం పత్రిక ముఖంగా మాట్లాడుతూ నారా లోకేష్ కు కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగానే ఇందిరా ప్రియదర్శిని మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రివర్యులు నారా లోకేష్ పార్టీలో పనిచేసే కార్యకర్తలను గుర్తించి ఆ కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత ఇస్తూ మంత్రివర్యులు నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు చేపట్టిన నారా లోకేష్ కు అలాగే తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా పదవి పొందిన శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ కు ప్రత్యేక ధన్యవాదాలు, అభినందనలు తెలియజేస్తున్నట్లు ఇందిరా ప్రియదర్శిని తెలిపారు.

## మార్టూరులో గ్రామీణ అన్నా క్యాంటీన్ ప్రారంభం5 రూపాయలుకే టిఫిన్, భోజనం



**పర్చూరు ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** పర్చూరు నియోజకవర్గం మార్టూరు మండల కేంద్రంలో పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని గ్రామీణ అన్నా క్యాంటీన్‌ను పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రారంభించారు. తక్కువ ఆదాయ వర్గాల ప్రజలు, ఇతర రాష్ట్రాల నుంచి ఉపాధి కోసం వచ్చే కూలీలు, కార్మికులకు ఈ క్యాంటీన్ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.మార్టూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రామీణ అన్నా క్యాంటీన్‌ను శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్థికంగా బలహీన వర్గాల వారికి తక్కువ ధరలో నాణ్యమైన ఆహారం అందించడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. టిఫిన్‌ను రూ.5 కే, భోజనాన్ని రూ.5కే అందించడం ద్వారా రోజువారీ కూలీలు, కార్మికులు, వలస కార్మికులకు ఉపశమనం కలుగుతుందని అన్నారు.ప్రభుత్వం ప్రజల అవసరాలను గుర్తించి చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలలో ఇది ఒక ముఖ్యమైనదిగా ఆయన అభివర్ణించారు. ఇలాంటి సేవలు గ్రామీణ ప్రాంతాల్లో విస్తరించడంతో పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గ్లోరియా, తహసీల్దార్ ప్రశాంతి, డీఎస్ఓ జమీర్ బాషా, పబ్లిక్ హెల్త్ డీఈ తిరుపతిరావు, ఇతర అధికారులు, మండల నాయకులు పాల్గొన్నారు.

## స్వీయ గణన,ప్రజలే స్వయంగా నమోదు చేసుకోవచ్చు - తహసీల్దార్ సంజీవ రెడ్డి




**దువ్వూరు, ఏప్రిల్ 15 ( ప్రజా జ్యోతి )** భారత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సెన్సస్–2027 కు సంబంధించి దువ్వూరు మండల ప్రజలందరూ నేటి నుంచి ఈ నెల 30వ తేది వరకు స్వీయ గణన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని బుధవారం తహసీల్దార్ సంజీవ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలే నేరుగా వారి యొక్క కుటుంబ సభ్యుల మరియు గృహ వసతుల వివరాలను నమోదు చేసుకొనవచ్చుని.దానికి సంబంధించి వెబ్ సైట్ నందు ప్రజలే స్వయముగా నమోదు చేసుకొని దానికి సంబధించిన స్వీయగణన గుర్తింపు నెంబరును సెన్సస్ అధికారులు మీ ఇంటి వద్దకు వచ్చినపుడు స్వీయగణన గుర్తింపు నెంబరును వారికి తెలియజేసిన ఎడల సంబంధిత ఎన్యుమరేటర్లు వాటిని పరిశీలించి మీ యొక్క వివరాలను పూర్తి చేస్తారని తెలిపారు.మండల ప్రజలందరూ ఈ అవకాశాన్ని తప్పనిసరిగా వినియోగించుకోవాలని తహసీల్దార్ తెలిపారు.



# కారా డైరెక్టర్ షాకింగ్ కామెంట్స్

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'కారా'. విఘ్నేష్ రాజా దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం సమ్మర్ స్పెషల్‌గా ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమాలో ధనుష్ 'కరసామి' అనే పత్తి రైతు పాత్రలో కనిపించబోతున్నారు. ఇందులో ధనుష్ సరసన 'ప్రేమలు' బ్యూటీ మమిత బైజు హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే ఇందులో నుంచి వచ్చిన ప్రతీ అప్డేట్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకోగా.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న డైరెక్టర్ మరిన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. 'నీ దగ్గర ఏదైనా ఆసక్తికరమైన కథ ఉండి, నాకు వినిపించాలనుకుంటే.. నేను వినడానికి సిద్ధంగా ఉన్నాను. ఒకవేళ నువ్వు నాతో కలిసి పనిచేయాలనుకుంటే, మనం ఒప్పందం కుదుర్చుకుని వెంటనే నిర్మాణాన్ని ప్రారంభిద్దాం అని ధనుష్ ఒకసారి నాతో అన్నారు. తర్వాత 2024లో ఈ సినిమా కథ నేను ఆయనకు వినిపించాను. మేము 2025లోనే చిత్రీకరణ స్టార్ట్ చేసినప్పటికీ కథా రచన (స్క్రిప్ట్) కోసం మాత్రం చాలా సమయం తీసుకున్నాము. దాదాపు 9 నెలల సమయం పట్టింది. అంతే కాకుండా స్క్రిప్ట్ పని పూర్తిగా కంప్లీట్ అయ్యేవరకు అగ్రిమెంట్ చేసుకోకూడదు అని ముందుగానే మేము నిర్ణయించుకున్నాము. ఎందుకంటే ఈ రోజుల్లో, ప్రేక్షకులను మెప్పించడానికి కేవలం ఒక మంచి సినిమా తీస్తే సరిపోదు. మనం వారి అంచనాలను మించిపోయేలా రాణించాల్సి ఉంటుంది.. పూర్తిగా ఈ కథ పనులు పూర్తయ్యాకే దీనిపై అగ్రిమెంట్ చేసుకున్నాము' అని చెప్పుకొచ్చారు.




# శ్రీనివాస మంగాపురం టీజర్ అప్‌డేట్

సూపర్ స్టార్ కృష్ణ ఫ్యామిలీ నుంచి మూడో తరంగా ఇండస్ట్రీ ఎంట్రీకి సిద్ధం అయ్యాడు దివంగత రమేష్ బాబు కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని. 'శ్రీనివాస మంగాపురం' అనే క్రేజీ టైటిల్‌తో తెరకెక్కుతోన్న ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి లేటెస్ట్‌గా సాలిడ్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఇందులో నుంచి టీజర్ రాబోతుందని తెలుపుతూ.. 'నిష్కల్మషత్వంలో పాతుకుపోయిన రెండు హృదయాలు.. తీవ్రతతో నిండిన ఒక గాథ.. శ్రీనివాస మంగాపురం టీజర్ రేపు సాయంత్రం 6 గంటలకు విడుదల కాబోతున్నది.. ఆ ప్రపంచం ఆవిష్కృతమవడాన్ని వీక్షించడానికి సిద్ధంగా ఉండండి' అంటూ ఓ క్యూట్ పోస్టర్‌ను షేర్ చేశారు. ప్రజెంట్ ఈ పోస్టర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. కాగా.. 'ఖీచీ 100', 'మంగళవారం' వంటి సెన్సేషనల్ చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న కల్ట్ డైరెక్టర్ అజయ్ భూపతి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. చందమామ కథలు వంటి వైవిధ్యమైన చిత్రాలను నిర్మించిన బ్యానర్‌పై ప్రఖ్యాత నిర్మాత అశ్వనీదత్ ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నారు.?ఈ సినిమా ద్వారా బాలీవుడ్ బ్యూటీ రవీనా టాండన్ కూతురు రాషా తడాని టాలీవుడ్‌లోకి అడుగుపెడుతోంది. ఇప్పటికే ఇందులో నుంచి వచ్చిన ప్రతీ అప్డేట్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది.

# రుక్మిణి ప్లేస్‌లో మరో యంగ్ క్రేజియస్ట్ బ్యూటీ!



విభిన్న కథలతో కోలీవుడ్‌తో పాటు టాలీవుడ్‌లో కూడా తనకంటూ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుని ప్రస్తుతం స్టార్ హీరోగా దూసుకుపోతున్నాడు ధనుష్. ఆయన గ్యాప్ ఇవ్వకుండా బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్టులు అనౌన్స్ చేస్తూ బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టిస్తున్నాడు. అలాగే ప్రస్తుతం ఈ హీరో తన 56వ చిత్రంపై కూడా ఫోకస్ పెట్టినట్లు టాక్. తమిళ దర్శకుడు తమిళరసన్ పచ్చముత్తు ఈ మూవీకి దర్శకత్వం వహిస్తున్నాడని తెలుస్తుండగా.. ఇందులో ఫీ మేల్ లీడ్ కోసం రుక్మిణి వసంత్‌ను ఓకే చేసినట్లు టాక్ వచ్చిన విషయం తెలిసిందే. 'కాంతార', 'ఏస్', 'మదరాసి' వంటి చిత్రాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ రుక్మిణి వసంత్ ప్రస్తుతం చేతులో వరుస ప్రాజెక్టులు పెట్టుకుని బిజీ అయిపోయింది. ఈ క్రమంలోనే ధనుష్ 56వ చిత్రానికి గాను డేట్ సమస్యల కారణంగా ఈ మూవీ నుంచి రుక్మిణిని తప్పించినట్లు టాక్. అలాగే ధనుష్ సరసన హీరోయిన్‌గా సారా అర్జున్‌ను లైన్‌లో పెట్టారట మేకర్స్. టాక్స్ ఫైనల్ అయితే.. దీనిపై త్వరలోనే అఫీషియల్ అనౌన్స్‌మెంట్ అవకాశం ఉన్నట్లు కోలీవుడ్ వర్గాల నుంచి సమాచారం.

# యాక్షన్ డ్రామాతో రాబోతున్న రాశీ ఖన్నా

యంగ్ హీరోయిన్ రాశీ ఖన్నా తన కెరీర్‌లో ఒక గట్టి హిట్ కోసం ఎదురుచూస్తోంది. వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నప్పటికీ, బాక్సాఫీస్ వద్ద ఆమెకు అదృష్టం అంతగా కలిసి రావడం లేదు. చివరగా హిందీలో 'ది సబర్మతి రిపోర్ట్' చిత్రంతో హిట్ కొట్టి ఈ భామకు.. తెలుగులో భారీ అంచనాల మధ్య వచ్చిన తెలుసు కదా, ఉస్తాద్ భగత్ సింగ్ వంటి చిత్రాలు ప్రేక్షకులను పూర్తిస్థాయిలో మెప్పించలేకపోవడంతో, ఇప్పుడు ఆమె తన ఆశలన్నీ ఓటీటీపైనే పెట్టుకుంది. రాశీ ఖన్నా తన తదుపరి ప్రాజెక్ట్‌ను ఒక విభిన్నమైన మ్యూజికల్ యాక్షన్ డ్రామాగా ఎంచుకుంది. 'లుఖ్కే' అనే టైటిల్‌తో రాబోతున్న ఈ క్రేజీ సిరీస్‌లో పాపులర్ ర్యాపర్ కింగ్ హీరోగా పరిచయం అవుతున్నారు. హిమాంక్ గౌర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సిరీస్‌లో పాలక్ తివారి, శివాంకిత్, లక్ష్య వీర్ శరణ్ ముఖ్య పాత్రలో కనిపించబోతున్నారు. పంజాబ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ కథలో రాశీ ఖన్నా లుక్ పర్ఫార్మెన్స్ చాలా కొత్తగా ఉండబోతున్నాయని సమాచారం. పంజాబ్‌లోని ర్యాప్ మ్యూజిక్ కల్చర్, దాని వెనుక ఉన్న డ్రగ్ సిండికేట్, పగ – ప్రతీకారాల నేపథ్యంలో ఈ సిరీస్ సాగుతుంది. సంగీత ప్రపంచంలోని చీకటి కోణాలను చూపిస్తూనే, పక్కా యాక్షన్ ఎలిమెంట్స్‌తో దీన్ని రూపొందించారట మేకర్స్. సినిమాల్లో ఆశించిన సక్సెస్ రాకపోయినా, ఈ డిజిటల్ సిరీస్ ద్వారా తన సత్తా చాటాలని రాశీ ఖన్నా గట్టి పట్టుదలతో ఉంది. ఇక ఈ భారీ వెబ్ సిరీస్ డైరెక్ట్ ఓటీటీ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్‌లో మే 8 నుంచి స్ట్రీమింగ్ కానుంది. కింగ్ మార్క్ మ్యూజిక్, రాశీ ఖన్నా గ్లామర్, యాక్షన్ కలగలిసిన ఈ సిరీస్ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుందని మేకర్స్ నమ్ముతున్నారు. వరుస ఫ్లాపులతో సతమతమవుతున్న రాశీ ఖన్నాకు 'లుఖ్కే' అయినా మంచి హిట్ ఇస్తుందని ఆమె అభిమానులు ఎదురుచూస్తున్నారు.



# ప్లీజ్ ఒక్క చాన్స్ ఇవ్వండి!



తెలుగులో మెంటల్ మదిలో, చిత్రలహరి వంటి సినిమాలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నివేదా పేతురాజ్ ఇప్పుడు మళ్లీ వార్తల్లో నిలిచింది. ఒకప్పుడు వరుస అవకాశాలతో బిజీగా ఉన్న ఈ నటి, తన వ్యక్తిగత కారణాల వల్ల సినిమాలకు కాస్త విరామం ఇచ్చింది. అయితే, ఇప్పుడు ఆమె మళ్లీ సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించేందుకు గట్టిగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్టులు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నివేదా తన కెరీర్ జోరుగా సాగుతున్న సమయంలోనే బిజినెస్ మెన్ రజిత్ ఇబ్రాన్‌తో ప్రేమలో పడింది. అతనితో జీవితాన్ని పంచుకోవాలని నిర్ణయించుకున్న ఆమె, 2023లో సినిమాలకు దూరం అయింది. అంతేకాకుండా తన ప్రియుడితో క్లోజ్‌గా దిగిన ఫొటోలను షేర్ చేస్తూ.. కాబోయే భర్తను పరిచయం చేసి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇక పెళ్లి బంధంతో ఒక్కటికాబోతున్నట్లు కూడా హింట్ ఇచ్చేసింది. దీంతో అంతా పెళ్లి చేసుకుని సెటిల్ అయిపోతుందని భావించారు. ఈక్రమంలోనే.. విధి వైపరీత్యం వల్ల వీరిద్దరి మధ్య మనస్పర్థలు వచ్చి విడిపోయారు. తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా నుండి ప్రియుడితో ఉన్న ఫొటోలన్నీ తొలగించి బ్రేకప్‌పై అందరికీ హింట్ ఇచ్చేసింది. తాజాగా రజిత్ మరో అమ్మాయితో నిశ్చితార్థం చేసుకోవడంతో, నివేదా తన గతాన్ని వదిలేసి మళ్లీ కెరీర్ మీద దృష్టి పెట్టిందట. ప్రస్తుతం నివేదా మళ్లీ వెండితెరపై మెరవాలని ఆరాటపడుతోంది. ఇందులో భాగంగా ఆమె టాలీవుడ్‌లోని పాత మేకర్స్‌ను, దర్శకులను సంప్రదిస్తున్నట్లు తెలుస్తోంది.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,